వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 25, సెప్టెంబర్ 2025 16 పేజీలు




గ్రామపంచాతీల్లో పన్నులు జమలే తప్ప, విత్‌డ్రాలు లేవు
నిధులు రావు, ఖాతాలు ఫ్రీజ్, చెక్కులు క్లియర్‌కావు
తక్షణ పనులు గ్రామాల్లో చేయడమేలా ?
18 నెలలుగా పనులకు జీతాలను ఖర్చుచేస్తున్నాం
పనులు చేయకుంటే గ్రామప్రజలతో ఒత్తిడి
ఇలాగైతే గ్రామ సమస్యలతో పాటు,
ఇంటి ఆర్థిక సమస్యలతో
పోరాటమేనా ?పని ఒత్తిడి,
నిధుల బారంతో చెప్పుకొలేక,కుమిలి
పోతన్న పంచాయతీ కార్యదర్శుల
మనోగతం 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం



# బ్యాలెన్స్ నిల్.. పనుల్ ఫుల్... టెన్షన్.. టెన్షన్

నెల్లికుదురు, ప్రభాతవార్త

ప్రజలకు స్వపరిపాలన అందించాలంటే పనులు,అభివృద్ధి పనులు జరుగాలి, ఏ అభివృద్ధి పనులు జరుగాలన్నా, తక్షణ మరమత్తు పనులు జరుగాలన్నా అన్నింటికి మూలం మూలధనం ప్రభుత్వ నిధి మాత్రమే,సర్పంచి ఉన్నా, ప్రత్యేక అధికారులున్నా సంబంధిత నిధులు ఉంటే ఖర్చు చేస్తారు.అందులో సర్పంచ్‌లు అయా గ్రామాల ప్రజల ఓట్లతో ప్రత్యక్షంగా ఎన్నుకొబడుతాడు గనుక గ్రామపంచాయితీల్లో నిదులున్నా, లేకున్నా సర్దుబాటు చేసుకుని అనంతరం వచ్చిన నిధులనుండి సర్దుచేసిన మూల్యాన్ని చెల్లిస్తామనే దీమాతో ముందుకెళ్తాడు.కానీ నేడు రాష్ట్రంతో పాటు జిల్లా 473 గ్రాపంచాయతాల్లో పరిస్థితి అందుకు బిన్నంగా ఉంది.గత బిఅర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌ల పదవికాలం ఉండగానే శాశనసభ ఎన్నికలు రావడంతో బిఅర్ఎస్ ఓడించి, నేటి ప్రజా ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిది. ఈ క్రమంలో అప్పటికే సర్పంచీల పదివికాలం పూర్తికావడంతో 2 ఫిబ్రవరి 2024న గ్రామ ప్రజలకు స్వపరిపాలన అందించడం కోసం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది.

2లో

2 లో



## గాయత్రి మాత అవతారంగా
# శ్రీ భద్రకాళి అమ్మవారు..
## మూడవ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రులు

కేయూవిసికి అభినందనలు తెలుపుతున్న రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం



2లో

కేయూవిసి ఆచార్య ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు

## యూరియా అక్రమ రవాణాపై
## పటిష్ట నిఘా పెట్టాలి : కలెక్టర్ రాహుల్ శర్మ



16లో

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధ వారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## పంచాయతీ కార్యదర్శులను
# క్రమబద్ధికరించాలి..


ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..



2లో

## అంగన్వాడి కేంద్రాలలో
# ఆయాలు కరువు

– టీచర్లే ఆయాలుగా సేవలు – ఖాళీగా ఉన్న ఆయాల కొలువులు – అంగన్వాడి ఆయాల నియామకం చేపట్టాలని కోరుతున్న మండల ప్రజలు – ప్రభుత్వ ప్రకటన వెలబడగానే నియామకాలు డిడబ్ల్యుఓ రాజమణి



16లో

# బ్యాలెన్స్ నిల్.. పనుల్ ఫుల్...

గ్రామపంచాతీల్లో పన్నులు జమలే తప్ప, విత్‌డ్రాలు లేవు

నిధులు రావు, ఖాతాలు ఫ్రీజ్, చెక్కులు క్లియర్‌కావు

బతుకమ్మ,దసరా,దీపావళి తక్షణ పనులు గ్రామాల్లో చేయడమేలా ?

**18** నెలలుగా గ్రామాల పనులకు జీతాలను ఖర్చుచేస్తు పస్తులుంటున్నాం

పనులు చేయకుంటే గ్రామప్రజలతో బాధ,అధికారులతో ఒత్తిడి

జీతాలు వెచ్చించి పనులు చేపిస్తే,ఎప్పుడోస్తాయో తెలియదు

ఇలాగైతే గ్రామ సమస్యలతోపాటు,ఇంటి ఆర్ధిక సమస్యలతో పోరాటమేనా ?

పని ఒత్తిడి,నిధుల బారంతో చెప్పుకొలేక,మొత్తుకొలేక కుమిలి పోతన్న

పంచాయతీ కార్యదర్శుల మనోగతం 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం

నెల్లికుదురు, ప్రభాతవార్త

ప్రజలకు స్వపరిపాలన అందించాలంటే పనులు,అభివృద్ది పనులు జరుగాలి, ఏ అభివృద్ధి పనులు జరుగాలన్నా,తక్షణ మరమత్తు పనులు జరుగాలన్నా అన్నింటికి మూలం మూలధనం ప్రభుత్వ నిధి మాత్రమే,సర్పంచి ఉన్నా, ప్రత్యేక అధికారులున్నా సంబంధిత నిధులు ఉంటే ఖర్చు చేస్తారు.అందులో సర్పంచ్‌లు అయా గ్రామాల ప్రజల ఓట్లతో ప్రత్యక్షంగా ఎన్నుకొబడుతాడు గనుక గ్రామపంచాయితీల్లో నిదులున్నా,లేకున్నా సర్దుబాటు చేసుకుని అనంతరం వచ్చిన నిధులనుండి సర్దుచేసిన మూల్యాన్ని చెల్లిస్తామనే దీమాతో ముందుకెళ్తాడు.కానీ నేడు రాష్ట్రంతోపాటు జిల్లా 473 గ్రాపంచాయతాల్లో పరిస్దితి అందుకు బిన్నంగా ఉంది.గత బిఅర్‌ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌ల పదవికాలం ఉండగానే శాశనసభ ఎన్నికలు రావడంతో బిఅర్‌ఎస్ ఓడించి,నేటి ప్రజా ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిది.ఈ క్రమంలో అప్పటికే సర్పంచీల పదివికాలం పూర్తికావడంతో 2 ఫిబ్రవరి 2024న గ్రామప్రజలకు స్వపరిపాలన అందించడం కోసం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. అప్పటినుండి నేటి వరకు దాదాపు 18నెలలకు పైబడి సర్పంచ్‌లు లేకుండానే కేవలం ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతుంది.ఇదంతా ఒక్కెతైయితే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నియమించిన గ్రామప్రత్యేక అధికారులంటే గ్రామప్రజలకు అంతగా తెలియకుండా పోయింది.కారణం ప్రజలతో నిత్యం మమేకమై గ్రామప్రజలకు వీది ధీపాలు,మంచినీటి సరఫరా, రోడ్లు, పారిశుద్ధ్యం, పండుగలు వాటికి ప్రత్యేక ఏర్పాట్లు,ఈ వాడకు నీరు రావడం లేదంటే కార్యదర్శి,లైట్లు వెలుగడం లేదంటే కార్యదర్శి,పారిశుద్ధ్య లేదంటే కార్యదర్శి,పండుగలకు ప్రత్యేక ఏర్పాట్లు లేవంటే కార్యదర్శి ఇలా ఒకటేమిటీ..గ్రామంలో ఏ సమస్య వచ్చినా అప్పుడు సర్పంచ్‌ను నిలదీసే ప్రజలు,ఈ 18నెలలుగా పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తున్నారు తప్ప,గ్రామప్రత్యేక అధికారిని ఎవ్వరు నిలదీయడం లేదు,నిలదీసిన సందర్భాలు ఎక్కడా కన్పించడం లేదు.ప్రత్యేక అధికారులు మాత్రం పంచాయతీ అధికారులు అక్కడో ఇక్కడో అప్పులు తెచ్చి ప్రజల సమస్యలు తీర్చుతే అక్కడ మాత్రం పోటోలు దిగడానికి మాత్రం ప్రత్యేక అధికారులు ముందుకొస్తున్నారనే వదంతులోస్తున్నాయి.



పనిభారం,అర్దిక భారం పంచాయతీ కార్యదర్శులదే...

గత 18నెలలుగా సర్పంచ్‌ల పదవికాలం పోయనప్పటినుండి నేటి వరకు ఏఒక్క బిల్లుకూడ గ్రామపంచాయతీలకు జమకాలేదని,జమ కాకపోగా గ్రామాల్లో వచ్చే నీటి పంపుల మరమత్తులు,వీదిలైట్లు ఇలా అనేక రకాలైన వాయిదా వేయలేని తక్షణనమే చేయించాల్సి న పనుల కోసం బంగారం సైతం కుదువబెట్టి అప్పులు చేసి పనులు చేసి గ్రామల్లో తిరుగగలుగుతున్నామని పంచాయతీ కార్యదర్శులను మందలిస్తే అవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో వసులు చేసిన ఇంటిపన్నులు ఎస్టిఓలో చెల్లింపులే తప్ప తిరిగి డ్రా చేసుకునే పరిస్దితి లేదని,చెక్కులు వేస్తే ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయని,ప్రస్తుతం పండుగలు బతుకమ్మ,దసర,దీపావళిలాంటి పండుగలకు వీదిలైట్లు,తక్షణ పనుల వంటివి చేయాలంటే ఇంకా ఎంతకని అప్పులు చేసి పనులు చేయించాలని,కొందరైతే ఏకంగా బంగారు సైతం కుదువబెట్టి చిన్నచితకా పనులు చేపించామని, డబ్బులు లేవంటే ప్రజలు ఎందుకు పనులు చేయరంటారు, అధికారులు వత్తిడి చేస్తారని ఇలా ఆర్దికంగా,మానసికంగా ఇబ్బందులు పడ్తున్నామని పంచాయతీ కార్యదర్శులు వాపోతూ, ఇలాచెప్పు కొలేని, మొత్తుకొలేని బాదలు పడ్తున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు వాస్తవ పరిస్దితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి,ప్రభుత్వం స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహిస్తే, మాకు ఈ బాదలనుండి విముక్తి కలుగుతుందని పంచాయతీ కార్యదర్శులు అశిస్తున్నారు.ప్రభుత్వం స్పందించి స్దానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే నిజమైన ప్రజాపాలన కొనసాగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు.

నిదుల లేమితో పాలన కుంటుపడ్తుంది :

సిపిఎం మండల కార్యదర్శి సైదులు

గత 18నెలలుగా స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించకపోవడం, గ్రామపంచాయతీలకు నిధులు ప్రభుత్వం నుండి రాకపోవడం,గ్రామ ప్రత్యేక అధికారులను నియమించినప్పటికి గ్రామాల సమస్యలు,పరిష్కారం పని ఒత్తిడి, నిధుల బారంతో చెప్పుకొలేక, మొత్తుకొలేకపోతన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కోవడం వాస్తవంతోపాటు నిధులు లేకపోవడంతో గ్రామాల పాలన కుంటుపడ్తుంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించి నిజమైన ప్రజాపాలన అందించాలి.

## పంచాయతీ కార్యదర్శులను

# క్రమబద్ధికరించాలి..

ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..

ములుగు జిల్లాక్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :

ములుగు జిల్లాలో పంచాయతీ కార్యదర్శులుగా నియమితులు అయి నాలుగేళ్లు పూర్తి అయిన వారికీ క్రమబద్దీకరణ చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ కు బుధవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మెమోరాండం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందజేశారు. జిల్లాలో వివిధ పంచాయతీ ల్లో జేపీఎస్ లుగా పని చేస్తూ ప్రొబి షనరి పీరియడ్ పూర్తి చేసుకున్నారని కలెక్టర్ కు వివరించారు. ప్రొబి షనరి పీరియడ్ పూర్తి చేసుకున్న కార్యదర్సు లు జిల్లాలో 30 మంది ఉన్నారని తెలిపారు. క్రమ బద్ధీ కరణ కాకపోవడం వల్ల నష్టపోతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ లను అభివృద్ధి పథం లో తీసుకెళ్లే పంచాయతీ కార్యదర్శులకు సరైన వేతనాలు లేక శ్రమ దోపిడీ కి గురి అవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ గ్రామ అభివృద్ధి లో పంచాయతీ కార్యదర్శులే కీలకం అన్నారు. ఇటీవలే కాలంలో హన్మకొండ,యద్రాద్రి భువనగిరి జిల్లాల్లో జేపీఎస్ లను, రెగ్యులర్ చేసినట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాల కారణంగా వారికీ అన్యాయం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలనీ కోరినట్టు తెలియపరిచారు. గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించాలని, అరకొర కేటాయింపుల కారణంగా తమ జీతాలను కూడా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు కి ఖర్చు చేస్తున్నారని తెలియజేసారు. చాలి చాలని జీతాలతో కాలం వెళ్ల దిస్తున్నారని అన్నారు. దీని పై జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ స్పందించి రెగ్యులైజేషన్‌కు సంబందించిన అన్ని పనులు సత్వరమే పూర్తి చేయాలనీ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్‌ని ఆదేశించినారని, ప్రొభిషనరి కాలం పూర్తి చేసుకున్న వారందరిని త్వరలోనే క్రమ బద్ధికరణ ప్రక్రియ చెప్పడతా మని హామీ ఇచ్చినట్టు నర్సింహా మూర్తి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో ఇర్ప బాబు, గోపాల్, రామ్మూర్తి ఉన్నారు.

## గాయత్రి మాత అవతారంగా

# శ్రీ భద్రకాళి అమ్మవారు..

మూడవ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రులు

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 0400లకు నిత్యహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రిమాత గా అలంక రించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం. సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరి స్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నాగాయత్ర్యాపరం మంత్రం నామాతుః పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణుల వడానికి ఉపకరిస్తుంది. బుధవారం అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ, సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవ:లో పూజారాధనలు జరిపారు. రాక్షసులతో యుద్దం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసూరీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదిలకలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపో తాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాదింపబడిన అమ్మవారు సాధకుడి లోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. బుధవారం అమ్మవారి విశేష అలంకరణకు దుగ్యాల మనోహర్ రావు పద్మ దంపతులు నిహారిక అభిషేక రావు తదితరులు ఉభయ దాతలు వ్యవహరించారు. పూజనంతరం ఉభయ దాతలకు శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. దేవాలయ చైర్మన్ మరియు ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు మంచినీటి సౌకర్యం మరియు మధ్యాహ్న భోజనం చేశారా ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళి సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

## కేయూ వి సి ఆచార్య ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి అమెరికా లో కేయూ ఫార్మసీ అలుమిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఫార్మసీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేసి తిరిగి ఇండియాకు వచ్చిన సందర్భంలో కేయూ అకుట్ బాధ్యులు ఆచార్య వెంకటరామిరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం పూల బొకే ఇచ్చి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య హనుమంతు ఆచార్య స్వర్ణలత డాక్టర్ రమేష్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ జోత్స్న తదితరులు పాల్గొన్నారు

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలి

గార్ల,సెప్టెంబర్24,ప్రభాతవార్త:

గార్ల-రాంపురం మద్యలో ఉన్న పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరి చేసి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని మండల అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబందించి జరుగుతున్న అసత్య ప్రచారాలను అఖిలపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు. ప్రజలను ప్రక్కదారి పట్టించేలా జరుగుతున్న ప్రచారంలో నిజనిజాలను ప్రజలే గ్రహిస్తారన్నారు. గత 30ఏళ్లుగా బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించినప్పటికీ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకపోవడమే అన్నారు. ఈ సమావేశంలో జంపాల విశ్వ, మురళి, రామారావు, వెంకన్న, షర్ఫుద్దిన్, నాగేశ్వరరావు, విమల్ కుమార్‌జైన్, శివకృష్ణ, వెంకన్న, రాములు, రాజేందర్, సాయికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ గేమ్స్‌కి ఎన్నికైన రాజశేఖర్‌కు సన్మానం

నెక్కొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఇటీవల తమిళనాడు స్టేట్ లోని కోయంబత్తూర్ లో జరిగిన నేషనల్ వికలాంగుల పార త్రో బాల్ గేమ్స్ లో గెలిచి బహుమతి పొంది ఇంటర్నేషనల్ గేమ్స్ కి ఎన్నికైన మాంకాల రాజశేఖర్ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి. వెంకన్న నేడు నెక్కొండలోని అంబేద్కర్ భవనంలో సన్మానించారు ఇంటర్నేషనల్ గేమ్స్ డిసెంబర్లో శ్రీలంకలో జరగబోయే క్రీడలకు హాజరయ్యే రాజశేఖర్ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ వికలాంగుల సంఘం నాయకులు వెన్ను తట్టి నెక్కొండ ప్రజల అండదండలతో నిన్ను శ్రీలంకకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ క్రీడల్లో నెక్కొండ మండలాన్ని అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ట తేవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జంజాల యాకూబ్, మండల నాయకులు తడుగుల జనార్ధన్, గారే శ్యామ్, ఈదునూరి రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకోబు, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొంగర సూర్యారావు, వికలాంగుల సంఘం నాయకులు అప్పం రమేష్, రావుల నరసింహారెడ్డి, పొన్నాల విజయ, పొలందాస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షం పడితే ఇండ్లలోకి నీరు

ఇనుగుర్తి సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)

మండలం లోని చిన్న ముప్పారం గ్రామంలో చినుకు పడితే వర్షపు నీరు ఆ కాలనీలో ఉన్న ఇళ్లలోకి వెళుతుంది గ్రామంలో ఈ మధ్యకాలంలో యాదవ బజారు నుండి రాజీవ్ సెంటర్ వరకు కొత్తగా సిసి రోడ్డు నిర్మాణం చేశారు దీని వలన సిసి రోడ్డు ఎత్తుగా ఉండటంతో పక్కనే ఉన్న ఇండ్లు



మొత్తం రోడ్డు క్రిందికి అయిపోయాయి దీని వలన వరద నీరు అధికంగా ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి ఇండ్లలోని పునాదులు పూర్తిగా నానిపోయి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని రాజీవ్ సెంటర్ మరియు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇండ్లు కూలిపోతాయని భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ విషయాన్ని పలువురు అధికారులకు తెలియచేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని అండర్ డ్రైనేజీ వేయించి సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

## పోషణమాసం సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన

జనగామ రూరల్, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

పోషణమాసం సందర్భంగా బుధవారం పౌష్టికాహారంపట్ల తల్లులు, బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ



చేయించారు. కార్యక్రమంలో వడ్లకొండ సర్కిల్‌సూపర్‌వైజర్ జి.వసంత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, చిన్నారులకు 6నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్యవంత సమాజం కోసం పాటుపడాలని కోరుతూ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎడబ్యుడి సిహెచ్.రమాదేవి, డి.రాజేశ్వరి, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి ఉచితంగా దుస్తులు పంపిణీ

బచ్చన్నపేట, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ ఈనెల 17నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సేవాపక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సేవాపక్షంలోభాగంగా బుధవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపిపార్టీ గ్రామశాఖ తరుపున గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, మండల నాయకులు కొక్కుల కొండ వేంకటేష్, సాంబయ్య, ఎలా రాజశేఖర్, గడోజు రవీంద్రచారి, సిద్ధులు, బాను చందర్, బాలయ్య, బాలరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.




## సీఎం సహాయ నిధి చెక్కు అందచేత

తరిగొప్పుల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

తరిగొప్పుల మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన పాశం వెంకటమ్మ తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం



ప్రభాకర్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మూడు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి మంజూరు పత్రాన్ని బాధితురాలికి బుధవారం నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు సహాయం అందించిన ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్, కిరణ్‌కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నగొని కిష్టయ్య, సీనియర్ నాయకులు మధుగుప్త, బుస్సా అంజయ్య, కొట్టె రాజశేఖర్, గోపగోని నరేష్, భూష బుచ్చయ్య, బొమ్మన రమేష్, తేరాలు ఉమేష్, కుమ్మరి రాజు, ఆకులఅనిల్, ఆకుల నాగరాజు, ఆకుల పెద్దలు, గొలుసుల కుమార్, పాశం రాజు, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

తరిగొప్పుల, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

తరిగొప్పులమండల పరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామం అంగన్వాడీ ఉపకేంద్రంలో పోషణ మాస సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ




సందర్భంగా గర్భిణులకు అవగాహనా కల్పిస్తూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, చిన్నారులకు 6నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్యవంత సమాజం కోసం పాటుపడాలని కోరుతూ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కళ్యాణి, ఆశాలు జ్యోతి, కవిత, హంస, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మీ, గర్భిణీలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.




## కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ పండుగ

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ పండుగను మహిళా బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంపదకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరిపారు. ఈ కార్యక్రమానికి డా. సిహెచ్.



రాధికా కన్వీనర్‌గా, సుజాత కోకన్వీనర్‌గా వ్యవహరించారు. మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పించి, పాటలు పాడుతూ, నృత్యాలతో పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.రమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నేతాజీ, సూపరింటెండెంట్ ప్రభాకర్ పాల్గొని మహిళా సిబ్బందిని అభినందించారు. తెలంగాణ సంస్కృతిని ప్రోత్సహించే ఈ తరహా కార్యక్రమాలు విద్యా సంస్థల్లో నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పండుగ అనంతరం ప్రసాదం, సత్తులు అందరికీ పంపిణీ చేశారు. సాంప్రదాయ రుచులతో కూడిన ఈ విందు, స్నేహబంధాన్ని, ఐక్యతను ప్రతిబింబించింది. ఈ వేడుక కేయూ ఇంజినీరింగ్ కళాశాల మహిళా సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కె.సుమలత, భాగ్యలక్ష్మీ, ఎం.వాణి, వెన్నల, స్వప్న, శోభారాణి, సూర్యకుమారి, గౌతమి, సంగాల రాధ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గిరిజన మహిళ మృతి - కలిపాక గ్రామంలో విషాదంవెంకటాపురం అర్బన్

ప్రభాత వా వెంకటాపురం

మండలం తిప్పాపురం పంచాయతీ పరిధి లోని కలిపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మిడెం లక్ష్మి (55) అనే గిరిజన మహిళను బుధవారం వేకువ జామున కట్ల పాము కాటు వేసింది. ఏదో కరిచిందని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు మెడికల్ ఆఫీసర్ నిర్ధారించారు. ఈ ఘటనతో కలిపాకతోపాటు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్యే కడియం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిక

రఘునాథపల్లి, సెప్టెంబరు 24 (ప్రభాతవార్త) :

రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంకు చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు మంతపూరి ఎల్లయ్య, మల్కాపురం భాస్కర్, నలుగురి భాస్కర్, దాస్ భాస్కర్, మంతపురి హరీష్, గంధవల సురేష్, రామగోని రవి, ఎర్రబెల్లి యాదగిరి తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కన్నయపల్లి కాంగ్రెస్ ముఖ్య నాయకులు మంతపూరి అనిల్, ఉపేందర్, బాష్పాక కుమార్, స్వామి, పొన్నకుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. గుమ్మల్లపల్లి గ్రామంలో మృతి చెందిన కోలుగురి సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిదంగా చింతకాని గ్రామంలో భూపెల్లి రాజయ్య కుమారుడు ఆకాష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. భూపెల్లి పార్వతమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎండీ షాబీర్ తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగిందన్నారు. చకినాల వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా



వారిని పరామర్శించారు. అత్కూరి మొగిలి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి, సుంకే నాగమణి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, నాయకులు ఊర వెంకటేశ్వర రావు, గాలి సదవలి, పంతకాని సమ్మయ్య, వంగల రాజేంద్ర చారి, ఉప్పు సంతోష్ , తొంబర్ల రమణ, కొండపర్తి రమేష్ (రవి), బోడ తిరుపతి, రేగొండ రాజేంద్ర ప్రసాద్, కంకణాల మహేశ్ రెడ్డి, కంకణాల రాజిరెడ్డి, కంకణాల పోచిరెడ్డి, కుసుమ శివ శంకర్, శనిగరం బాలరెడ్డి, సోయం మల్లయ్య, రాతిపల్లి వినోద్, చెన్నూరు అశోక్, మంతెన రమేష్, , కాటారపు రాజమొగిలి, చకినాల ప్రశాంత్, రత్న రమేష్, చంద శ్రీనివాస్, అత్కూరి బాలరాజు, సాగర్ రెడ్డి, ముక్కెర తిరుపతి, పొట్ట బాణయ్య, సునీల్, చకినాల తిరుపతి, అరిగేల సంతోష్, పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లో వైభవంగా ఆయుధపూజ, బతుకమ్మ సంబరాలు

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారంలో దసరా సెలవులకు ముందటి పనిదినం అయిన 24 బుధవారం రోజున దసరా, బతుకమ్మ పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దసరా పండుగ సందర్భంగా ముందస్తుగా దుర్గా మాతను సేవించి అనాధిగా వస్తున్న ఆచారంలో భాగంగా కళాశాలలోని మెకానికల్, ఇసియి ఇంజనీరింగ్ ల్యాబరెటరీలలో దుర్గా మాతను పూజించి ఆయుధపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మహిళా ఉద్యోగులు, విద్యార్థినిలు బతుకమ్మ పండుగ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినిలు, మహిళా ఉద్యోగుల ఆట పాటలతో కళాశాలలో ఆధ్యాత్మిక శోభతో కళాశాల వాతావరణంతో వెలిగిపోయింది. ఈ సత్ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేసి ఆనందించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్ ప్రకటనలో తెలియజేశారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ట్రైబల్ గురుకుల క్రీడాకారుడు

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఈ నెల 26 నుండి 29 వరకు తెలంగాణ హైదరాబాద్ లో జరుగుతున్న 17వ మినీ బాయ్స్, గర్ల్స్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ హ్యాండ్ బాల్ అకాడమీ క్రీడాకారుడు ఆర్. ని ఖిల్ రాజ్ గత నెల 30న హైదరాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ మినీ సెలెక్షన్స్ ట్రైల్స్ ల అత్యంత ప్రతిభ కనబర్చి తెలంగాణ హ్యాండ్బాల్ జట్టుకు జాతీయ స్థాయికి ఎంపికవడం జరిగిందని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు, బాసరవేణి లక్ష్మణ్ టీం కోచ్ గా ఎం. వెంకటేష్ వ్యవహారిస్తున్నాడని తెలిపారు. ఇట్టి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్ , వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, పీడీ మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ బాలరామ్, కళాశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



నేడు మధ్యాహ్నం 1గంటకు కాటారంలోని బిఎల్ఎం గార్డెన్ లో కాటారం, మహాముత్తారం, పలిమెల, మహదేవపూర్, మలహార్ రావు సంబంధించిన గ్రామాలలో 300 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, 4 మండలాల 50 సీఎంఆర్ఎఫ్/90 కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నారు. చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి పోషణ్ మహా మాసం అంగన్వాడి లబ్ధిదారులకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో దుర్గామాత

మహాముత్తారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని మీనాజీపేటలో దుర్గామాత నవరాత్రులను పురస్కరించుకుని బుధవారం అన్నపూర్ణాదేవి అవతారములో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శనం చేసుకునీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరు శుక శాంతోషాలతో ఉండాలని దేవతను వేడుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పక్కల సదువలి, మండల జనరల్ సెక్రెటరీ మోత్కూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రల రాజగోపాల్, ఉపాధ్యక్షులు పింగళి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బండి రాజయ్య, కంకణాల చంద్రమోళి, మాశనవేణి శ్రీనివాస్, తులసెగారి తిరుపతి నీలాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో ముందుండాలి

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ

### మహదేవపూర్ సర్కిల్ కార్యాలయం వార్షిక తనిఖీ

మహాదేవపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ డిఎస్పి ఏ. సూర్యనారాయణ వార్షిక తనిఖీల్లో భాగంగా మాహాదేవపూర్ సర్కిల్ ఆఫీస్ ని బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆఫీసులో ఉన్నటువంటి పలు రికార్డులను, కేసు ఫైల్స్ ను తనిఖీ చేశారు. నేరం నియంత్రణలో, విచారణ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, సాయి శశాంక్, పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

కాటారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

నిన్న రాత్రి దేవరాంపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 6గురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో కాటారం గ్రామానికి చెందిన శ్రీనివాస్, కొండంపేట గ్రామానికి చెందిన వెంకటేశ్వర్, గారేపల్లి గ్రామానికి చెందిన రమేష్, మాదాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, కొండంపేట గ్రామానికి చెందిన రాజేశ్వర్ లు ఉన్నట్లు తెలిపారు. వీరి నుండి 4 నాలుగు సెల్ ఫోన్ లను, 20వేల 40 రూపాయల నగదును సీజ్ చేయడం జరిగినదని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహాముత్తారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని మీనాజీపేటలో గతంలో కురిసిన భారీ వర్షానికి కొట్టుకపోయి చనిపోయిన గంగనవేని పోచయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహకారంను కాంగ్రెస్ డిసిసి నాయకులు గంట దేవేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మోతుకూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రాల రాజగోపాల్, ఉపాధ్యక్షుడు పింగిరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొచ్చు ఎర్రయ్య, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరు తిరుపతి, గంగనవేణి లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, చందుపట్ల మల్లారెడ్డి, యూత్ నాయకులు గంగన్నవేణి అశోక్, బోయిని భార్గవ్, తడల సురేష్, మొరపల్లి సంతు రెడ్డి, చెరువు రాజు, చిర్ర చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. 50కిలోల బియ్యం, 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.

## దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను

### వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



భూపాల పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఈ ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సింగరేణి, మునిసిపల్, పోలీసు అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి క్రిష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..దసరా ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంబేద్కర్ స్టేడియంలో గతేడాది జరిగిన దసరా ఉత్సవాల్లో కొంతమంది అల్లరి మూకలు గొడవ చేశారని, ఈసారి అలాంటి గొడవలు జరగకుండా పోలీసు అధికారులు తగిన భద్రత ఏర్పాటు చేసుకోవాలని పోలీసులకి సూచించారు. ఉత్సవాలు ప్రజాస్వామ్య పండుగలా అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.

## స్నేహసంఘాల పనితీరుపై ఢిల్లీ బృందం సభ్యుల పరిశీలన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలో కొనసాగుతున్న పనితీరు నిర్వాహణ వంటి వాటిపై ఢిల్లీ స్టడీ టీమ్ సభ్యులు బుధవారం పరిశీలన చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గతంలోనే స్నేహ సంఘాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఢిల్లీకి చెందిన నేషనల్ రూరల్ లవ్‌లీ వుడ్ మిషన్ బృందం సభ్యులు శివాజ్ఞికర్కాకర్, తాశీచూడన్‌లు వరంగల్ డీఆర్‌డీఏ డీపీఎం అనిల్, ఏపీఎం తిలక్‌లతో కలిసి జల్లి, పాపయ్యపేట గ్రామాలను సందర్శించారు. నేరుగా ఆ గ్రామాల్లో గ్రామైఖ్య సంఘాలను కలిసి సంఘాల పనితీరు ఎలా ఉందో తెలుసుకున్నారు. ఆర్థిక లావాదేవీలు, పొదుపు తీరు, సాంకేతిక పరిజ్ఞానం ఎలా వినియోగించుకుంటున్నారో తెలుసుకున్నారు. అలాగే సామాజికి ఆర్థిక స్థితిగతులు మహిళల్లో చైతన్యం బాలికలకు మనోధైర్యాన్ని కల్పించే పలు అంశాలను వారితో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని స్నేహ సంఘాల పనితీరు సంతృప్తిగా ఉందన్నారు. మహిళలు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చన్నారు ఆర్థిక చేయూతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సుజాత, మాణిక్యం, కట్టయ్య, మంజుల, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, కవిత, మాధవి, వీవోఏలు ఆత్మపర్వీన్, జ్యోతి, స్వరూప, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనుముల సుధాకర్ తల్లి సరోజన మృతిచెందారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చీకటి చిన్న రాజు, గౌరవ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ సర్పంచ్ మదారపు భాస్కర్‌ల ఆధ్వర్యంలో రూ.ఆరువేలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి సదయ్య, ఒరుగంటి ప్రభాకర్‌రావు, చీకటి పెద్ద రాజు, పులి రాములు, జక్కుల సల్మాన్, దాసరి వెంకటేశ్వర్లు, కొల్లూరి అశోక్, మేకల శేఖర్, బంటు వినయ్, కొండబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

దుగ్గొండి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన బ్రహ్మం అకాల మరణం మిత్రులందరినీ తీవ్ర విషాదంలో ముంచెత్తింది. చిన్ననాటి తిమ్మంపేట జెడ్పీఎస్‌ఎస్ హైస్కూల్లో కలిసిమెలిసి చదువుకున్న 1996 ఎస్‌ఎస్సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు, తమ మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. బ్రహ్మం కుటుంబానికి రూ.30,100 నగదు, 50 కిలోల బియ్యం అందజేస్తూ మిత్రులు తమ హృదయపూర్వక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొని బ్రహ్మంతో గడిపిన మధుర క్షణాలు గుర్తు చేసుకొని బాగోద్వేగానికి గురయ్యారు. మృతుడి కుటుంబ సభ్యులు ఈ సహాయం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, మాబాధలో చిన్ననాటి మిత్రులు తోడుగా నిలవడం మా కుటుంబానికి పెద్ద అండ అని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలి

**-పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక అవలంభిస్తున్న వైఫల్యాలను ఎండగట్టాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఏర్పాటు చేసిన నూతన పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ముందుగా కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు కావస్తున్న అభివృద్ధి కనిపించడం లేదన్నారు. గ్రామాలు గిరిజన తండాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నిదర్శనమన్నారు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం తాను అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చానన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ఆర్భాటం తప్పా అమలు చేసేదేమి లేదన్నారు. అలాగే నిత్యం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదన్నారు. కాగా త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కవాలన్నారు. వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కలిసికట్టుగా కృషి చేస్తే గెలుపు బిఆర్ఎస్‌దే అన్నారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అధ్యక్షత వహించగా ఇందులో ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాయిడి రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీలు పత్తినాయక్, జక్క అశోక్, తూటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు మురహరి రవి, చింతకింది వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మరాజేష్, కొండవీటి ప్రవీణ్‌కుమార్, అనుముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్‌నాయక్, మాదారపు శ్రీనివాస్, కార్యదర్శి సాదు నర్సింగరావు, ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, నమిండ్ల సురేష్, బానోతు గణేష్, చెరుకుపెల్లి విజేందర్‌రెడ్డి, కుండె మల్లయ్య, విజయరామరాజు, మహేందర్‌రెడ్డి మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండి రఫీ, యూత్ అధ్యక్షులు మంచోజు బన్‌జోక్‌కుమార్, ములుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ స్థానిక ఎన్నికల మండల కన్వీనర్‌గా అశోక్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



బిఆర్ఎస్ చెన్నారావుపేట మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్‌గా జల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి జక్క అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటిని ఏర్పాటు చేశారు. కాగా కమిటీలో సభ్యులుగా తూటి శ్రీనివాస్, బానోతు పత్తినాయక్, బోడ బద్దునాయక్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, చెరుకుపల్లి విజేందర్‌రెడ్డిలు ఉన్నారు. కాగా నూతనంగా ఏర్పాటు అయిన మండల కమిటి గ్రామ స్థాయి నుండి కార్యకర్తలను, నాయకులను సమన్వయ పరిచి ఎన్నికల్లో గెలుపుకోసం పనిచేయాలన్నారు. స్థానిక ఎన్నికల క్రమశిక్షణతో పూర్తి స్థాయిలో గెలుపే లక్ష్యంగా వీరు వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించడం పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి స్థానిక మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అందరి సహకారంతో ఎన్నికల్లో సమర్థులని ఎంపిక చేసి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత

నల్లబెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నల్లబెల్లి, నరక్కపేట, బోల్లోనిపల్లి, రేలకుంట గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత బుధవారం అన్నపూర్ణాదేవిగా కడవెండి ఆచార్య గణేష్ శర్మ అలంకరించడంతో స్థానిక భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా విజయలక్ష్మి తోపాటు ఉడత లావణ్య భాస్కర్ దంపతులు అమ్మవారికి గజమాల ధారణ కార్యక్రమం చేపట్టారు భక్తులు ఉడత దినేష్ గాజుల ప్రభాకర్ వాగ్దేవి యువజన కళా సంస్థ గౌరవాధ్యక్షులు సామల వీరన్న బత్తుల సామమూర్తి అధ్యక్షుడు రఘుసాల ప్రదీప్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్ కమిటీ సభ్యులు తరుణ్, వికాస్, సుజిత్, రంజిత్, కోటిలింగాచారి, ఈశ్వర్, కిషోర్ తదితర భక్తులు పాల్గొన్నారు.



## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రంగ రంగ వైభవంగా శ్రీదేవి శరనవరాత్రి మహోత్సవములు దేవాలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణమూర్తి, గరెపల్లి శ్రీనివాస్, మదనపల్లి ఉపేంద్ర గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఉదయం 6 గంటలకు పూల విరాట్ కు అభిషేకం 8 గంటలకు భక్తిలచె ఉత్సవ విగ్రహానికి అభిషేకం అనంతరం అలంకరణ మహిళా విభాగ్ వారిచే సౌందర్య లహరి పారాయణం సాయంత్రము మహిళలచే శ్రీ లలిత సహస్రనామా పారాయణం కుంకుమ పూజ, పల్లకి అనంతరం అమ్మవారికి సప్త హారతులతో కార్యక్రమం ముగుస్తుంది. బుదవారం అమ్మవారు అవతారం చంద్రఘంటలంకరణ అన్నపూర్ణాదేవి భక్తులకు దర్శనమిస్తుంది. భక్తులచే గోపూజ అనంతరం అమ్మవారికి 108 మహా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగేటి గోవర్ధన్, శ్రీరాం కిరణ్, మల్యాల ప్రవీణ్, మాదారం చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, దొడ్డ రవీందర్, మదనపల్లి సత్యనారాయణ, దేవునూరి శంకర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రావెల్స్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పట్టణంలో ఫ్రెండ్స్ ట్రావెల్స్ ను పిసిసి సభ్యులు పెండెం రామానంద్ బుదవారం ప్రారంభించారు. నర్సంపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫ్రెండ్స్ ట్రావెల్స్ ను ఆయన నాయకులతో ట్రావెల్స్ సభ్యులతో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృత కుటుంబానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త:



మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన బంటు వెంకన్న చిన్నమ్మ భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బంటు ఉపేందర్, వెంకట్‌గౌడ్, రాసమల్ల వెంకన్న, నాగమల్లేష్, పెద్దవెంకన్న, వెంకటేశం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంక్షేమ పథకాలకు పచ్చ జెండా ఊపిన రాష్ట్ర ప్రభుత్వం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు సరికొత్త సంక్షేమ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీస్ టిజి ఎంఎఫ్సి సహాయం కింద, ఫఖీర్, దూదేకుల, ఇతర నిరుపేద ముస్లిం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన (మహిళలకు మాత్రమే ), రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం ద్వార ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల పంపిణీ ద్వార ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్దార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన" జిల్లాలలో మైనారిటీ మహిళలకు (వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు మొదలైన వారు) మాత్రమే ఒక్కసారిగా 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించ బడుతుందన్నారు. ఈ పథకం కింద చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు మొదలైన వాటికి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం. అర్హత కలిగిన మైనారిటీ లబ్ధిదారులకు ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల రూపంలో ఒకేసారి నిధులు అందజేయడం ద్వారా ఆర్థిక సహాయం అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి 1,00,000 విలువ గల ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాలు మంజూరు చేయబడ తాయన్నారు. ములుగు జిల్లాలో అర్హత మరియు ఆసక్తి కలవారు ఓబిఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ :19.09.2025, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 06.10.2025 అర్ధరాత్రి. అర్హతా ప్రమాణాలు : దరఖాస్తుదారు ఫఖీర్/ దూదేకుల/ దుర్బల ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి.వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు సంవత్సరానికి 1,50,000, పట్టణ ప్రాంతాలకు సంవత్సరానికి 2,00,000. చిరునామా రుజువుగా (తప్పనిసరి) దరఖాస్తుదారుని ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు / ఆహార భద్రతా కార్డును జతపరచాలి. ధరఖాస్తుదారుడి వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. (వయస్సు రుజువుగా ఓటరు గుర్తింపు కార్డు/ఆధార్ కార్డు) తప్పనిసరి.ధరఖాస్తుదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.మోపెడ్‌లు /బైక్ /ఈ బైక్ రూపంలో ఒకేసారి గ్రాంట్ ఒక కుటుంబానికి మాత్రమే ఇవ్వ బడుతుంది. గత 5 సంవత్స రాలుగా మైనారిటి కార్పొరేషన్ / ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులు. ఇతర వివరాలకు 9989661146/ 7989022063 చరవాణి నెంబర్లను సంప్ర దించగలరని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్దార్ సింగ్ తెలిపారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్.

**వెంకటాపురం ప్రభాత వార్త,**

అన్నను హత్య చేసిన తమ్ముడు ఉదంతం జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి పాఠకులకి తెలిసిందే. మానవత్వాలను మంట గల్పుతూ, అన్నదమ్ముల అనుబంధానికి నీళ్ల వదిలిన తమ్ముడు గొంది సాంబశివరావు పై వెంకటాపురం పోలీస్ స్టేషన్లో మర్డర్ కేసు సెప్టెంబర్ 22 న నమోదయింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు మాధవరావు కోసం వెతుకుతున్న క్రమంలో చిరుతపల్లి గ్రామంలో తన స్వగృహంలో ఉన్నాడనే విశ్వసనీయ సమాచారంతో బుధవారం రోజు (సెప్టెంబర్ 24) న వెంకటాపురం సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది నిందితుడు ఇంటికి వెళ్లి పట్టుకుని విచారించగా, హత్యా నేరం ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో విచారణ అధికారి వెంటనే ఇద్దరు ప్రభుత్వ అధికారులను పంచులుగా నియమించి వారు సమక్షంలో నిందితుడిని విచారించగా అతడు నేరం ఒప్పుకున్నాడు.అయితే నిందితుడు గత కొద్ది నెలలుగా మద్యం తాగుతూ ఏ పని చేయకుండా అప్పులు చేసి ఉన్నాడని,అందువల్ల అతను ప్రస్తుతం మృతుడైన గొంది మాధవరావు ఉంటున్న ఇంట్లో సగభాగం తనకు వస్తుందని



అది ఇవ్వాలని, వారసత్వంగా తన వాటాకి వచ్చిన భూమిని అమ్ముకోవడానికి తన అన్న అయిన గొంది మాధవరావు, అతని అక్క చెల్లెలు సంతకం చేయాలనే విషయమై వారి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. వారసత్వం గా వచ్చిన భూమి ఎవరికి వారు పట్టా చేయించుకున్నప్పటికీ భూమి అంతా ఒకే చోట ఉన్నది.ఈ భూమి తగాదా విషయంలో గొంది మాధవరావుని చంపి అడ్డు తొలగిస్తే తప్ప తన వాటాగా వచ్చిన భూమిని అమ్మటం కుదరదని దురుద్దేశముతో సెప్టెంబర్ 22 మధ్యాహ్నం సుమారు 01:00 గంటలకు తన అన్న ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అతడితో భూమి అమ్మడం తో పాటు ఇంట్లో సగభాగం ఇవ్వాలి అని బెదిరించగా దానికి మృతుడు ఒప్పుకోకపోవడంతో వారి మధ్య గొడవ జరిగిన క్రమంలో నింది తుడు తన ఇంట్లో ఉన్న ఇనుప గడ్డపారతో ప్రక్కటేముకలపై కొట్టగా మృతుడు తనను తాను రక్షించుకోవడం కోసం ఇంట్లో నుండి బయటికి పారి పోతుండగా అన్నను వెంబడించి ఇంటి ముందు ఆవరణలో తలపై మూడు సార్లు గడ్డపారతో కొట్టగా తల ఎడమ పక్క కణత పగిలి రక్త గాయంతో మెదడు బయటికి రావడంతో అక్కడికక్కడే చనిపోగా, ఇంతలో చుట్టూ ప్రక్కల వారు అటు వైపుగా రావడం గమనించిన నిందితుడు అక్కడి నుండి ఆ గడ్డపార తీసుకొని పారిపోయి అదే బజారులో చివరలో ఉన్న అతని ఇంటి దగ్గర గడ్డపారను దాచి పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నాడు. ఈరోజు నిందితుని సమాచారం తెలుసుకొని పోలీసు వారు అతని పట్టుకొని విచారించగా పై విషయాలు చెప్పి మృతుడిని చంపడానికి ఉపయోగించిన ఇనుప గడ్డపారను చూపగా పోలీస్ వారు పంచుల సమక్షంలో ఆ ఇనుప గడ్డపారని స్వాధీనం చేసుకొని నిందితుడిని జుడిషియల్ రిమాండ్ కు పంపించారు.ఈ నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో ప్రతిభ చూపించిన సి.ఐ వెంకటాపురం, ఎస్.ఐ వెంకటాపురం వారిని, సిబ్బందిని అభినందించటం జరిగింది.

# ములుగు సెక్టార్ పరిధిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు సెక్టార్ ఎస్సి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ములుగు సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్ వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ శిరీష హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సిడిపిఓ శిరీష మాట్లాడుతూ..స్త్రీ శిశు,వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించాలని సూచించారు.ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం అందించడం జరుగుతుందని,ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లాభోక్తులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.పౌష్ఠికాహారం ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఆహార పదార్థాలతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు,తల్లులకు సూచించారు.ఈ పోషణ మాసంలో భాగంగా సామ్ మామ్ పిల్లలను సైతం గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించాలని తెలిపారు.పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఇవి అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి.తర్వాత పువ్వులు,కూరగాయలు,ఆకుకూరలతో ,



పూల బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆట ఆడారు.ఈ కార్యక్రమంలో ముర్రుపాల ప్రాముఖ్యత గురించి, అనుబంధ పోషకాహారం గురించి దినచర్య ప్రకారంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ములుగు సెక్టార్ సూపర్ వైజర్ కావ్య ,ములుగు డిసి మమత,ములుగు బ్లాక్ కో ఆర్డినేటర్ వెంకటరాజు, ప్రాజెక్టు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ములుగు గ్రామ పంచాయతీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కిషోర బాలికలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## ఏపీఎంవిఐ గా బాధ్యతలు చేపట్టిన వినోద్ రెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖలో నూతనంగా ఎన్నికైనటువంటి 102 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ లో ములుగు జిల్లాకి కేటాయించిన యరబోలు.వినోద్ రెడ్డి ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం విధులలో చేరడం జరిగింది అని ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ములుగు రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో బుధవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాల నేపథ్యంలో రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని,ఈ పండుగలో సమాజంలోని అన్ని వర్గాల మహిళలు ఒక్కటిగా కలసి జరుపుకోవడం ప్రత్యేకత అని అన్నారు. ములుగు జిల్లాలో సెప్టెంబర్ 27వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు ములుగు కలెక్టరేట్ లో జరగబోయే బతుకమ్మ సంబరాలలో మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు,ప్రజలందరూ విశేషంగా పాల్గొని పండుగ వైభవాన్ని మరింతగా పెంచాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సంపత్ రావు (అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు) మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగి ఈ బతుకమ్మ సంబరాలలో తప్పనిసరిగా పాల్గొనాలనీ తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని,బతుకమ్మను ఉత్సాహ భరితంగా జరుపు కోవడానికి జిల్లా సంఘం తరఫున అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షురాలు కే.శిరీష ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కందుల జీవన్ కుమార్ ఉపాధ్యక్షురాలు కే.శిరీష,జిల్లా నాయకులు ఆర్.రామకృష్ణ,రఫిక్, శైలజ, నాగశ్రీ, భగవత్ గీత, అనంతలక్ష్మి ్ర, కమరున్నిసా బేగం, రమాదేవి, కావ్య పాల్గొన్నారు.

## సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో బతుకమ్మ వేడుకలు

**ములుగు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబించే విధంగా బతుకమ్మలను అలంకరించి అనంతరం బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తగ్గిన జిఎస్టి ధరలను దుకాణాల ముందు నోటీసు బోర్డులో పెట్టాలి.

సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా

**ములుగు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. ములుగు మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ భాష ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తగ్గిన జీఎస్టీ ధరలను ములుగు జిల్లాలోని ఆయా దుకాణాల ముందు నోటీసు పట్టికలో వినియోగదారులకు తెలిసే విధంగా దుకాణం ముందు ప్రవేశపెట్టాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. లేనిచో వినియోగదారులను ఆయా దుకాణ యజమానులు. హోల్సేల్ టోకు వ్యాపారస్తులు వినియోగదారులను మోసం చేసే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు వ్యాపారస్తులు ఆయా వస్తు సేవల ధరల ను కొనుగోలు చేసిన రసీదులు ఇవ్వాలని వ్యాపార వర్గమును ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేసినారు. జీఎస్టీ పరిధిలోనికి డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్



ధరలను కూడా తీసుకురావాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఆయా దుకాణాల ముందు తగ్గిన జిఎస్టి ధరలను ప్రవేశపెట్టనిచో వినియోగదారులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయా ప్రభుత్వాలను ఈ సమావేశంలో హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాలరాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. మండల కమిటీ సభ్యులు. మామిడి నటరాజ్. వాంకుడోత్ వెంకట్రావు. పుల్యాలా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## బాల రక్షభవన్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలరక్ష భవన్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి తుల.రవి అధ్యక్షత వహించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ములుగు చైర్మన్ శ్ ఎస్ .వి. పి. సూర్య చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ పండుగలోని ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆడపడుచుల ఆత్మీయత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ, బతుకమ్మ పండుగలోని గొప్పతనం, మహిళల భాగస్వామ్యం, సమాజంలో వారి స్థానం గురించి గొప్పగా విశదీకరించారు.ప్రముఖులు, సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని పూలతో అలంకరించిన బతుకమ్మను నృత్యాల మధ్య ఆడుతూ పాడుతూ ఆరాధించి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, జీ. జ్యోత్స్న,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి రాంసింగ్,న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వేణుగోపాల చారి, జెనరల్ సెక్రటరీ రంగోజు భిక్షపతి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్, సిడిపిఓ.శిరీష ,బి.డబ్ల్యు.ఓ, సిబ్బంది, సఖి సిబ్బంది,చైల్డ్ హెల్ప్ లైన్, డి.సి.పి.యు.సిబ్బంది పాల్గొన్నారు

## దేవి నవరాత్రులు పురస్కరించుకొని ఆలయంలో మహా అన్నదానం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర రామాలయంలో,దేవీ నవరాత్రులు పురస్కరించుకొని, మూడవ రోజు బుధవారం అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రామాలయ పూజారి డింగిరి రంగాచార్యులు మాట్లాడుతూ, వేద స్వరూపం గాయత్రి దేవి అని, అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రి మంత్రమని అన్నారు. అమ్మవారు ముక్త, హేమ, నీల విద్రుమ, దవల వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో కలిగిన శంఖం, చక్రం, గద, అంకుశం,ధరించి భక్తులకు దర్శనంఇస్తుందని అన్నారు. భక్తులు ఈరోజు గాయత్రి ఉపవాసనతో మంత్ర శక్తి బ్రహ్మజ్ఞానం కలుగుతాయని గాయత్రి మంత్రం జపంతో చదివితే, పారాయణం ఫలితం లభిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగాపె కుల ధనుంజయ లక్ష్మి దంపతులు దుర్గామాత వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం ప్రారంభోత్సవాన్ని రామాలయ హెడక్ కమిటీ సభ్యులు, ముద్ద బోయిన రాము, బుర్ర సురేందర్ గౌడ్, దిడ్డి మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ రావు, సురేందర్, రాము లు మాట్లాడుతూ, ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏకుల ధనుంజయ లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, చల్లగా



ఉండాలని అమ్మవారి కృప కలగాలని కమిటీ సభ్యులు కోరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధనుంజయ మాట్లాడుతూ, దుర్గ మాత ఆశీస్సులతోపసర గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్,బొమ్మగాని శోభన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బచ్చు శ్రీనివాస్, ఎలిశాల స్వరూప, సరోజన, సప్పిడి మమత, ధన,స్వరూప,రమాదేవి,భద్రకాళి రాజు,దేపాక కృష్ణ,గందు రాంబాబు, కోటిరెడ్డి సమ్మిరెడ్డి, వలసాని కవీందర్, రమేష్, మెడికల్ షాప్ సునీల్,ఫైర్ అభిలాష్, బండి మణికంఠ, సంసత్ రాజన్న నాయక్, బుర్ర వేణు గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని కుటుంబాల్లో ప్రమాదాల కారుచిచ్చు

జాతీయ రహదారి ప్రక్కనే బెల్ట్ షాపుల నిర్వహణ
పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు జాతీయ రహదారిపై నిత్యం
పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలంటూ స్థానిక ప్రజల డిమాండ్

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 24:** పచ్చని కుటుంబాల్లో రోడ్డు ప్రమాదాల కారు చిచ్చు ఎన్నోకుటుంబాలను రోడ్డుపై పడేసిన సంఘటనలు కోకొల్లలు. జాతీయ రహదారి 163 పైనిత్యం వాహనాల రద్దీతో ఏ వ్వుడు ఏం జరుగు తోందని వాహనదారులు ప్రాణాలు అరి చేతిలోపెట్టుకుని ప్రయాణించ వలసిన పరిస్థితి నెలకొన్నది. కొన్ని నెలల వ్యవధిలోనే ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల బారినపడి మృతి చెందిన సంఘటన లేకపో లేదు ప్రమాదాలకు ప్రధాన కారణం జాతీయ రహదారికి ప్రక్కనే బెల్ట్ షాపుల నిర్వహణతో యువత మద్యానికి బానిసలై మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణమని. రోడ్డు ప్రమాదంలో అధిక శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాప్ లపై తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో గ్రామాల్లో జోరుగా బెల్ట్ దందా కొనసాగుతుందని, ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో తులతూగుతున్నారని ఆరోపణలు వెళ్ళు వెత్తుతున్నాయి. జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ జిల్లాలో డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపి నేరాలను అదుపులో పెట్టిన విధంగా ,అక్రమ మద్యం షాపులు బెల్ట్ షాపులపై దృష్టి సారించి యువత పెడ తోవ పట్టకుండా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా నేషనల్ హైవే రహదారిపై నిత్యం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పలువురు విన్నవించుకుంటున్నారు. జాతీయ రహదారిపై పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తే కొంతమేర ప్రమాదాల నివారించవచ్చని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఏటూరునాగారం వార్త

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



**వెంకటాపురం,ప్రభాతవార్త** ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ సతీష్ అన్నారు. వెంకటాపురం మండలం తాసిల్దార్ మేడ వేణుగోపాల్ కు భోదాపురం గ్రామస్తుల భూ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ఆదివాసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. ఆదివాసి రైతులు సాగు చేసుకుంటే అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహించారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలపై అస్థిత్వం ఉందని అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. ఆదివాసులు సాగులో ఉన్న భూమిని అధికారులు లాక్కోవాలని చూస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోదాపురం గ్రామ ప్రజలు కంటి చంద్రరావు, చింత సమ్మయ్య ,పొడెం సత్తిబాబు, కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్ ,తెల్లం ఆనంద్ కుమార్, రేగనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గిరిజన మహిళ మృతి

– కలిపాక గ్రామంలో విషాదం



**వెంకటాపురం అర్బన్ ప్రభాత వార్త** వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధి లోని కలిపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మిడెం లక్ష్మి (55) అనే గిరిజన మహిళను బుధవారం వేకువ జామున కట్ల పాము కాటు వేసింది. ఏదో కరిచిందని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు మెడికల్ ఆఫీసర్ నిర్ధారించారు. ఈ ఘటనతో కలిపాకతోపాటు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## గర్భసంచి సమస్య లపై మహిళలకు అవగాహన, ఉచిత పరీక్షలు.

మంగపేట సెప్టెంబర్24, ప్రభాతవార్త.



మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్ రీదిమా తెలిపారు .ప్రముఖ వైద్యురాలు గైనకాలజిస్ట్ చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ రీదిమా అక్కడకు వచ్చిన మహిళలకు.మెడికల్ క్యాంపులో పరీక్షలు చేశారు. ఆడవాళ్లలో గర్భసంచికి సంబంధించిన సమస్యల గురించి వివరించారు .గర్భిణీ స్త్రీలను పరీక్షించి, వారికి కావలసిన రక్త పరీక్షలను, ఉచితంగా మందులను అందించారు, స్త్రీలలో వచ్చే సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, న్యూట్రిషన్ పరంగా అవగాహన ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, డాక్టర్ రీదిమ గైనకాలజిస్ట్, పద్మ హెచ్ వీ, ఏఎన్ఎంలు ,ఆశలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నట్లు వైద్యురాలు తెలిపారు.

## ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాల లో ఘనంగా ఎన్ఎస్ఎస్ వేడుకలు

*ధర్మసాగర్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)*

:ఎన్ఎస్ఎస్ యూనిట్ ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ పివో మంజుల అధ్యక్షతన జరిగిన వేడుకల సమావేశంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ జ్ఞానం తో పాటు పని శ్రమ సమాజం పట్ల ప్రేమను పెంపొందించడమే జాతీయ సేవా పథకం లక్ష ్యం అని అన్నారు.మహాత్మా గాంధీ వివేకానంద తాత్విక దృక్పథం లో 1969 లో ఎన్ ఎస్ ఎస్ ను ఏర్పాటు చేశారని అన్నారు.15 నుండి25 సంవత్సరాల వయస్సు లోపు విద్యార్థులకు వారి లక్ష్యాలు సాధించడానికి కావాల్సిన క్రమశిక్షణ ను ఎన్ఎస్ఎస్ అందిస్తుందని అన్నారు. ఎన్ ఎస్ ఎస్



విద్యార్థులు సామాజిక రుగ్మతలకు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అజం బాబూరావు రాములు సదానందం వెంకట్ గణేష్ రాజేందర్ రవళి వేణు గోపాలకృష్ణ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు.




## యాదవ సహకార పరపతి సంఘం సభ్యులకు దసరా పండుగ బోనస్ పంపిణీ



*సెప్టెంబర్ 24 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజీపేట సోమిడి లోని శ్రీ రాధాకృష్ణ ఆలయంలో. యాదవ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా సంఘం సభ్యులకు 5000 బోనస్ కానుక జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ యాదవ చేతుల మీదుగా సహకార పరపతి సంఘం సభ్యులు మొత్తం 228 ప్రతి ఒక్కరికి 5000 రూపాయలు నగదు అందించారు.ఈ కార్యక్రమంలో యాదవ సహకార పరపతి సంఘం పెద్దలు చైర్మన్ మెరుగు.రాజయ్య యాదవ్,వైస్ చైర్మన్,జక్కుల.వీరస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి మంతుర్తి.కుమార్ యాదవ్,క్యాషియర్స్ మేకల.కుమార్ యాదవ్,రమేష్ యాదవ్,గణేష్ యాదవ్,అధ్యక్షులు జక్కుల.రవీందర్ యాదవ్ మంతుర్తి.తిరుపతి యాదవ్,బోయిని.కుమార్ యాదవ్ ,రాజారావు,బుచ్చయ్య యాదవ్, సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర మిత్ర స్టడీ టూర్

*ప్రభాతవార్త సుబేదారి:*

సమకాలీన సామాజిక అంశాల పైన చర్చించిన జ్ఞానాన్ని నలుగురితో పంచుకోవడానికి ఏర్పడిన సంస్థ "శాస్త్ర మిత్ర స్టడీ సర్కిల్ " .ఈ సభ్యులు ప్రతినెల సమావేశమై తాట్ ప్రవోకింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. చారిత్రక, వైజ్ఞానిక, ధార్మిక క్షేత్ర పర్యటనకై శాస్త్ర మిత్ర సభ్యులందరూ మంగళవారం నాడు రాత్రి హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ సెంటర్ నుండి బయలుదేరారు. అమరావతిలోని బౌద్ధ స్తూపంను సందర్శించి, ఆ ప్రాంతపు బౌద్ధ సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకోవడం. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన త్రికోటేశ్వర స్వామి కోటప్పకొండ సందర్శించడం,సముద్రతీర ప్రాంతంలో ప్రకృతి రమణీయమైన దృశ్యాలైన సూర్యోదయము, సూర్య అస్తమయం వీక్షి ంచడానికి సూర్యాలంక, రామవరం బీచ్ ల సందర్శన ఉంటుందన్నారు శాస్త్ర మిత్ర స్టడీ సర్కిల్ అధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు. ఈ పర్యటనలో సభ్యులు చరిత్ర, ఆధ్యాత్మికత మరియు ప్రకృతిని సమన్వయం చేసుకున్న అద్భుత అనుభవాన్ని పొందుతారన్నారు. ఈ టూర్ లో శాస్త్ర మిత్ర గౌరవాధ్యక్షులు కే బి ధర్మప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నాగరాజం, టూర్ కోఆర్డినేటర్ లింగమూర్తి, కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత చరిత్ర ఆచార్యులు యాదవ రెడ్డి, ప్రజావాగ్గేయకారులు కూన మొగిలి,మైస ఎర్రన్న, వెంకటేశ్వర రావు,శ్రీనివాసులు మరియు 64 మంది సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన డి వై ఎస్ ఓ అశోక్

*ప్రభాతవార్త సుబేదారి:*

మలేషియాలో ఈనెల 18 నుండి 20 వరకు జరిగే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సుకు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ హాజరయ్యారు. శనివారం మలేషియాలోని యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పేపర్ ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మలేషియా నుంచి హనుమకొండకు వచ్చిన సందర్భంగా.. జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన అశోక్ కుమార్ ను పలువురు అభినందించారు. మంగళవారం జే ఎన్ ఎస్ స్టేడియంలో అశోక్ కుమార్ కు స్వాగతం పలికారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చెందిన అశోక్ కుమార్ వరంగల్ నిట్ ప్రొఫెసర్ పి.రవి కుమార్ పర్యవేక్షణలో పీహెచ్డీ స్కాలర్ గా ఉన్నాడు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి ఆజీజ్ ఖాన్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు శ్యామల పవన్ కుమార్, తోట శ్యాంప్రసాద్, కోచ్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అన్ని పార్టీల మద్దతు తో ఘనంగా బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు

*సెప్టెంబర్ 24 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

బతుకమ్మ దసరా ఉత్సవాల స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో బతుకమ్మ,దసరా ఉత్సవాల పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్.నాగరాజు అనంతరం లక్ష్మీ ్మ గణపతి కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"దసరా ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే మహోత్సవాలు. ప్రజలంతా కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా పాల్గొని ఆనందించేందుకు అధికారులు అన్ని విధాలుగా సక్రమ ఏర్పాట్లు చేయాలి. విద్యుత్, నీరు, పారిశుధ్యం, ఆరోగ్య సేవలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ద్వారా ఈ పండుగను మరింత విశిష్టంగా చేసుకుందాం. ఉత్సవాలు విజయవంతం కావడం అంటే ప్రజలందరికీ ఆనందం కలగడం. అందుకే అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పరస్పర సహకారంతో పనిచేస్తే ఈ దసరా వేడుకలు చిరస్మరణీయంగా నిలుస్తాయి"అని అన్నారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ పరిధిలోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశమైన రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*సెప్టెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బుధవారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ డి విజయభాను అధ్యక్షతన హైర్ బస్సు ఓనర్లతో సమావేశం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 డిపోలలో 325 అద్దె బస్సులు ఉన్నాయని ఆ బస్సులను దసరా పండుగ సందర్భంగా ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రయాణికులు మెరుగైన సౌకర్యం అందించే విధంగా బస్సులు ఉండాలంటూ అద్దె బస్సు ఓనర్లతో రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. ప్రయాణికుల కు సేవలందించడంలో ఆర్టీసీ అద్దె బస్సులు ముందుండాలని అద్దె బస్సు డ్రైవర్లు ఎటువంటి ప్రమాదాలు లేకుండా ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలు చేర్చాలని, ఆ విధంగా బస్సు డ్రైవర్లకు బస్సు ఓనర్లు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. దసరా పండుగకు బస్సులు శుభ్రంగా ఉండాలని, డ్రైవర్లు సెలవు పెట్టకుండా దసరా పండుగ ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చాలని



అన్నారు. అలాగే రాబోయే దీపావళి, క్రిస్టమస్, సంక్రాంతి పండుగలను కూడా విజయవంతం చేయడంలో అద్దె బస్సు డ్రైవర్లు ఆర్టీసీకి పూర్తిగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ రెడ్డి, డిపో నాయకులు అభిబుద్దిన్, గోపు వెంకటేశ్వర్లు, ఎండి ఫరేజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జే వెంకట్ రెడ్డి, కె. సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ బాలబాలికల జట్లు కు కబడ్డీ టీ షర్ట్స్ అందజేత

*ప్రభాతవార్త సుబేదారి:*

బుధవారం రోజు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 25 నుండి 28వరకు నిజామాబాద్ జిల్లా లోనీ ముప్కల్ మండలలో జరిగే రాష్ట్ర స్థాయి బాలబాలికల సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన బాల బాలికలకు క్రీడాకారులకు టీషర్ట్స్ బహూకరించిన హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ..మహమ్మద్ అజీజ్ ఖాన్ ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ సోదా రామక్రిష్ణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి, జిల్లా స్పోర్ట్స్ అధికారి గూగులోతు అశోక్ కుమార్ అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్,కృష్ణ రెడ్డి, అక్రమ్, దేవేందర్,వెంకటస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏఓఐ హనుమకొండ బ్రాంచ్ నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

### న్వీనర్ గా అడ్డూరి బిక్షపతి, కో కన్వీనర్ గా మొగిలి శ్రీనివాసరావు

*సెప్టెంబర్ 24, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

బుధవారం హనుమకొండ లో ఎల్ఐసి ఏ ఓ ఐ హన్మకొండ బ్రాంచ్ నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కమటం స్వామి అధ్యక్షతన జరిగింది. హనుమకొండ 664 ఎల్ఐసి బ్రాంచ్ ఏఓఐ కన్వీనర్ గా అడ్డూరి బిక్షపతి, కో కన్వీనర్ గా మొగిలి శ్రీనివాసరావు ఎన్నికైనట్లు వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కమటం స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఓఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు హాజరై సమావేశ ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఓఐ రాష్ట్ర నాయకులు సోమ అశోక్



బాబు, పొగాకు సారయ్య. మొద్దు రమేష్, డివిజన్ కార్యదర్శి పడిదం కట్ట స్వామి మరియు డివిజన్ నాయకులు పెండ్లి రవి, గణేష్, రవికుమార్, రాంబాబు, చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీధర్ రావు

*ధర్మసాగర్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన ఏ ప్రవీణ్ కుమార్ ను విఆర్ కు బదిలీ చేయగా ప్రస్తుతం సీసీఆర్బీలో పనిచేస్తున్న కె శ్రీధర్ రావును ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీధర్ రావు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.



ధాన్యం కొనుగోలులో ఎలాంటి

# ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ 202526 దాన్యం కొనుగోలు సంసిద్ధతపై వివిధ శాఖల విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. వరి సేకరణ కార్యకలాపాలు సజావుగా సాగడానికి అన్ని విభాగాలు పూర్తిస్థాయి సిద్ధతతో ఉండాలని ఆదేశించారు. పిపిసి ఇన్‌ఛార్జీలకు శిక్షణ కార్యక్రమాలను ఈ వారంలోపుగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఖరీఫ్ దాన్యం సేకరణ ప్రారంభానికి ముందు రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలని స్పష్టం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ జయంతిని విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**



తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని రాష్ట్ర రజక సంఘం అధికార ప్రతినిధి తంగెళ్లపల్లి జంపయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ రజాకారులను , భూస్వాములపై ,దొరలపై, పెత్తందారులపై, ఎదురించి ధైర్య సాహసాలతో తెలంగాణ తొలి పోరాటంలో పోరాడి న వీర వనిత అని కొనియాడారు. ముల్కనూర్ తెలంగాణ స్తూపం వద్ద ఈనెల 26న జరిగే ఐలమ్మ జయంతి వేడుకలు అన్ని గ్రామాల బడుగు బలహీన వర్గాలకు చెందిన అందరూ పాల్గొని వీరవనితకు నివాళులర్పించడం బాధ్యతగా గుర్తించి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళాడేయిరీలో ఎన్డిడిబి వజ్రోత్సవాలు

## ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన మహిళా డైరీలో ఎన్ డి డి వజ్రోత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం రోజున మహిళా డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనుశ్రీ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం సి ఆర్ సి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ అమిత్ రెడ్డి, జ్యోతి ప్రజ్వల న చేసి, ఎం సి ఆర్ సి వ్యవస్థకు అధ్యక్షులు కీర్తిశేషులు కాశీ విశ్వనాథ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన మహిళా డైరీ దినదిన అభివృద్ధి చెందడం మహిళల కృషి అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ జీఎం మార్పాటి భాస్కర్ రెడ్డి, మహిళా డైరీ సంఘం అధ్యక్షులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు



# జెఎన్‌టియుహెచ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:**




బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని జెఎన్‌టియుహెచ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బలరాంనాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవాలి

## -అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:**

బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో, జిల్లా ప్రధాన ఆసుపత్రులు, బాలసదనం, అంగన్వాడి కేంద్రాలు, తహశీల్దారు కార్యాలయాలు, ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ తెలిపారు. ఈ నెల 27న ఐడివోసి లోని అన్ని కార్యాయాలను పూలతో అలంకరించుకోవాలని, సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగాణంలో అన్ని విభాగాల్లో మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి ఆడుకోవాలన్నారు. అదేరోజు అత్యుత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

# వరంగల్ వార్త

# జీడబ్ల్యూ ఎంసి ఆధ్వర్యం లో మొదలైన సద్దుల బతుకమ్మ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ , పర్యావరణ దేవాలయ శాఖ కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసిన కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ చాహేత్ బాజ్ పాయి, వరంగల్ ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, అధికారులు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం సీజన్ వరి ధాన్యం సేకరణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

## వరంగల్ జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి

**వరంగల్ బ్యూరో, 24 సెప్టెంబర్ , ప్రభాత వార్త**




202526 వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సి న అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పు డు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, డీఎస్ వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మే నేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కోఆపరేటివ్ నీరజ, ఏ డి ఏ దామోదర రెడ్డి, ఐకెపి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదిహేనేళ్లుగా నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారు..!

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

15ఏళ్ళు అవినీతి, అక్రమాలతో, చిల్లర పనులు, చిలిపి చేష్టలతో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మండలానికి సంబందించిన 46మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు 46లక్షల 05వేల 336రూపాయల విలువగల చెక్కులను, 32మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు 12లక్షల 51వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనంతరం రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామం నుండి లోనే శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 15ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికారపార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంచేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారాని ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అవినీతిరహితంగా సంక్షేమ పథకాల అమలును ప్రజలకు అందజేస్తానని, ప్రతీది రాజకీయం చేయాలనీ చౌకబారు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చాని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, తహసీల్దార్ ఫణి కిషోర్, ఎంపీడివో గార్లపాటి శ్రీనివాస్, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# జనగామ రెడ్డి మగువా కిట్టి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు రోజురోజుకు ఉత్సాహంగా పాల్గొని ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిదిరోజుల బతుకమ్మ పండుగలో భాగంగా "జనగామ రెడ్డి మగువా కిట్టి " ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జూబ్లీగార్డెన్‌లో నాల్గవ రోజున నానబియ్యం బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. నాల్గవరోజు నానబియ్యం బతుకమ్మరోజున బతుకమ్మను రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించి బతుకమ్మ శిఖరంపై గౌరమ్మను పెడతారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో నృత్యాలు, కోలాటాలతో గౌరమ్మను కొలుస్తారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. కాగా, నాల్గవరోజు నానబియ్యం బతుకమ్మ పండుగ ప్రకృతి అందాన్ని, స్త్రీల శక్తిని తెలియచేస్తుంది. ఈరోజు బతుకమ్మ పండుగకు నైవేద్యంగా నానబియ్యాన్ని సమర్పిస్తారు. కార్యక్రమంలో తాడూరి మమత, గోదల రమాదేవి, ఆమెడపు హైమా, గొట్టం రాధిక, గొట్టం స్వప్న, మాసాపేట సునీత, చారబుడ్ల కవిత, చల్ల కవిత, రొండ్ల కళ్యాణి, గోలి మంజుల, గుండా స్వాతి, చామకూర స్వప్న, గాడిపల్లి నళిని, ఆలేటి మున్ని, మందాడి జ్యోతిర్మయి, జిల్లేల సువర్ణ, అహల్య, లక్ష్మీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# కరుణా రెడ్డికి డాక్టరేట్ పట్టా..

**బచ్చన్నపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామవాసి కరుణారెడ్డి కూకట్‌పల్లిలోని జెఎన్‌టియుహెచ్ హైదరాబాద్ కెమిస్ట్రీలో ఫుల్ టైం పరిశోధనచేసి ఇంటర్నేషనల్ జర్నల్స్ పబ్లికేషన్స్ లో ప్రచురణ పొంది పిహెచ్‌డి థీసెస్ సమర్పించగా, మూల్యాంకన అంతరం ఇంటర్వ్యూ నిర్వహించి డాక్టరేట్ పొందడానికి అర్హత సాధించారు కరుణారెడ్డి. " డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్ థైజోలోపిరిడిన్ బెసుడ్ హెట్రోసైకిలిక్ కాంపౌండ్స్ అండ్ థైర్ బయోలాజికల్ సైన్స్" అనే అంశంపై ప్రొ. చిట్టిరెడ్డి వెంకటరమణరెడ్డి పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తయింది. 14వ స్నాతకోత్సవంలో పిహెచ్‌డి పట్టా తీసుకొనున్నారు. కరుణరెడ్డి జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి 7వ స్నానకోత్సవంలో గోల్డ్ మెడల్



తీసుకుంది. యూనివర్సిటీ టాపర్ అయినందున డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డ్ కోసం ఎంపిక చేశారు. డిఎస్‌టి ఫెలోషిప్‌తో ఐదు సం.రాల పాటు కెమిస్ట్రీలో పరిశోధన చేశారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జెఎన్‌టియు హెచ్ రాష్ట్ర చైర్మన్ డా. శాడగొండ కరుణాకర్‌రెడ్డి కూడా గణితశాస్త్రంలో పిహెచ్‌డి ని 2014 సం.లోనే ఇదే జెఎన్‌టియుహెచ్ నుండి పట్టా తీసుకున్నారు. భార్య భర్తలు ఇద్దరు ఒకటే జెఎన్‌టియుహెచ్ నుండి పట్టాలు తీసుకోవడం విశేషం. కరుణారెడ్డికి డాక్టరేట్ రావటం పట్ల జెఎన్‌టియుహెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు, మిత్రబృందం, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.

# సత్రం కాలనీ అంగన్వాడీకేంద్రంలో బతుకమ్మ వేడుకలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని సత్రంకాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా బతుకమ్మ వేడుకలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పూలతో అందమైన బతుకమ్మలు ఇచ్చి గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలతో కలిసి బతుకమ్మలు ఆడిపించినట్లు సిడిపిఓ సత్యవతి తెలిపారు. అనంతరం సీడీపీవో సత్యవతి మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ ఉబకాయం చిన్నప్పటినుండే పిల్లల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈసందర్భంగా ఊబకాయంరాకుండా నూనె, ఉప్పు, చక్కెర, వాటిని చాలావరకు తగ్గించాలని సూచించారు. చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్నప్పటినుండి పిల్లలురెండు సంవత్సరాల వరకు ప్రత్యేకమైన వెయ్యిరోజులు చాలా జాగ్రత్తగా తీసుకోవాలని, పిల్లల పోషకాహారంపై శ్రద్ధ వహించాలని తెలియచేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పూర్ణిమ, అంగన్వాడి టీచర్లు వేముల స్వర్ణలత, శ్రీజయ, రజిత, అంజుమ్, గర్భిణీస్త్రీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు






# ప్రజల భద్రతే... మా బాధ్యత..

## - ఎస్ఐ చెన్నకేశవులు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా పోలీసుశాఖకు సమాచారం ఇవ్వాలని,



ప్రజల భద్రతనే పోలీస్‌ల బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువత, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు నేర్చుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్‌స్టేషన్ కానీ వందకు కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్‌షిప్

**రఘునాథపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని వెల్ది ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తెలంగాణ సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు



దసరా సెలవులలో ఈనెల 22 నుండి అక్టోబర్ 1 వరకు పదిరోజుల పాటు ఒకేషనల్ లెవెల్-4 ఇంటర్న్ షిప్ చేయాల్సి ఉంది. కాగా, వెల్ది ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఈ ఇంటర్న్‌షిప్ శిక్షణ జనగామ జిల్లా కేంద్రంలోని స్వామి జిమ్ అండ్ ఫిట్నెస్ సెంటర్, ఫ్రెండ్స్ డిజిటల్ స్టూడియోలలో ఈనెల 22న ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ క్లాసెస్‌తోపాటు ఇలాంటి ఇంటర్ షిప్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల ప్రాక్టికల్ నాలేజ్డ్ పెంచుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందని, వ్యాయామ విద్య శిక్షకులు స్వామి, వ్యాయామ విద్య, క్రీడల శిక్షకులు వాసుదేవ్, డిజిటల్ విద్యశిక్షకులు వినోద్ కుమార్, మీడియా ఎంటర్టైన్మెంట్ ట్రైనర్ రేణుక ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతున్నదని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలియజేశారు. దసరా సెలవులు ఈ శిక్షణ ద్వారా మాకు చాలా ఉపయోగకరంగా మారాయని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రతిఘటన పోరాటాలే శరణ్యం

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిఘటన పోరాటాలే శరణ్యమని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. స్థానిక నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పాశన్న, శ్రీకాకుళ సాయుధ పోరాట యోదురాలు పైలా చంద్రమ్మల వర్ధంతి సభను నిర్వహించారు. దీనికి పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ముక్తార్ పాష 24-2020 యావత్ ప్రపంచాని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ కర్కశంగా పొట్టన పెట్టుకుంది. పైల చంద్రక్క శ్రీకాకుళం సాయుధ పోరాటరాలు రాష్ట్ర కమిటీ సభ్యులు 23,2020 పెట్టుబడి దాష్టికానికి జన్మనిచ్చిన కోవిడ్19 శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు ప్రతిఘటన పోరాట విప్లవ శిఖరాన్ని నేల కూల్చింది. పాషాన్న, పైల చంద్రక్క వీరిద్దరూ 1948 లో పార్టీలో సంభవించిన చీలుకలో ప్రజా పందా వైపు దృఢంగా నిలబడ్డారు. 2013లో పార్టీలో చీలిక వచ్చిన సందర్భంలో వీరిద్దరూ క్రియాశీలకంగా వ్యవహరించారు. మితవాద, రివజనిస్ట్ విడగొట్టుకొని బలంగా నిలబడ్డారు. వీరి తాగాలని వీరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోని ప్రతిఘటన పోరాటాల వైపు పయనించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల వెంకటస్వామి, రంజిత్, రాజు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ప్రదీప్, రైతు కూలీ సంఘం నాయకులు, భద్రాజి, సాంబయ్య, కిషన్, దస్రు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చేసిన తర్వాతనే ఎలక్షన్స్ నిర్వహించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చేసిన తర్వాతనే ఎలక్షన్స్ వెళ్లాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్‌లు అన్నారు. బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో బీసీ భవన్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చేసిన తర్వాతనే ఎలక్షన్స్ వెళ్లాలని ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 28 తారీకు నాడు ఆదివారం ఉదయం 10 పది గంటలకు హన్మకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్ లో బీసీ సంఘాల నాయకులతో కుల సంఘ అధ్యక్షులతో ప్రజాసంఘ నాయకులతో రిజర్వేషన్లపై మేధోమధనం నిర్మించబోతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ శివానంద్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విద్యార్థి విభాగం బొమ్మ రంజిత్, ఉమ్మడి జిల్లా బీసీ నాయకులు మేకల కేదార్ యాదవ్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తి రవి ,వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గందు రవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు చీర వెంకటనారాయణ, నర్సంపేట గౌడ సంఘ అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి శీను గౌడ్, గౌడ సంఘం నాయకులు చంద్రమోళి, మరియు బీసీ నాయకులు ఆంబోతు రాజు, పంజాల రాము, సోల్తి అనిల్, సోల్తి మధు, బాల్యం రాజు, బైరి నాగరాజు,సంతపురి రవి, గడ్డం మనోహర్, సెట్ల శ్రీనివాస్ గౌడ్, రమేష్ మైనార్టీ నాయకులు మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ(యు) మండల కన్వీనర్‌గా రమేష్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల పార్టీ కన్వీనర్‌గా పాతముగ్ధంపురం గ్రామానికి చెందిన జన్ను రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఇతనిని నియమిస్తున్నట్లు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రమేష్‌మాట్లాడుతూ తాను ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నాడన్నారు. తన పనితీరును గుర్తించి అదిష్టానం మండల బాధ్యులు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా సభ్యులందరి సహకారం, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## చేపల వలలో చిక్కిన మొసలి పిల్ల

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



చేపల కోసం వేసిన వలలో మొసలి పిల్ల చిక్కిన సంఘటన మండలంలోని పాపయ్యపేల గ్రామంలో బుదవారం సాయంత్రం నెలకొంది. స్థానిక ఊరచెరువు కొద్ది రోజుల నుండి జోరుగా మత్తడి పోస్తుంది. సమీపంలోని వరద నీటిలో చేపలు పట్టేందుకు గ్రామానికి చెందిన ముత్యాల రాంబాబుతో పాటు మరికొంత మంది వలలు వేశారు. వలలు లాగుతుండగా అందులో మొసలి పిల్ల కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. చాకచక్యంగా దానిని ఒడ్డుకు చేరారు. కాగా గ్రామాల్లోని చెరువు నీటిలో మొసలి పిల్లలు ప్రత్యక్షం కావడం పట్ల స్థానికులు బయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని స్నేహ బంజారా యూత్ అసోసియేషన్ రుద్రగూడెం (పెద్ద తండా) సభ్యులు మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై బి గోవర్ధన్ చేతుల మీదుగా క్రీడలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం విడుదల చేశారు. ఈనెల 24 నుండి 29వ తేదీ వరకు ఈ క్రీడలు కొనసాగుతాయని క్రీడల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్ తోపాటు చదరంగ క్రీడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలవారు వారి పేర్లను నమోదు చేసుకొని ఈ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని యూత్ సభ్యులు పేర్కొన్నారు.




## మిరప సాగుపద్ధతులపై రైతులకు అవగాహన

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మిరప సాగులో యాజమాన్య పద్ధతుల పై మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్త నాగరాజు బుదవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప సాగు ప్రస్తుతం నారుమడి దశలో ఉంది మరియు కొంత రైతులు నాట్లు అనేవి వేయడం జరుగుతుంది ఈ సమయంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు నాటుపెట్టే విధానము అదేవిధంగా నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం సేంద్రియ ఎరువుల వాడకం విధానాన్ని వివరంగా వివరించారు అదేవిధంగా మేలైన విత్తన రకాల్ని ఎంపిక చేసుకోవాలని తెలిపారు మిరపలో వచ్చేటువంటి పలు రకాల తెగుళ్లకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతుల నుఉద్దేశించి జిల్లా ఉద్యానా శాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ మిరప పంటలో ఎరువులు వేసే విధానాన్ని అదేవిధంగా డ్రిప్పు పద్ధతిలో నీటి వాడకాన్ని ఫర్టిగేసన్ విధానాన్ని వివరించడం జరిగింది. అదేవిధంగా మల్చింగ్ మిరప పంటలో ఎంతగానో మేలు చేస్తుందని కలుపు నివారణ అదేవిధంగా నీరు అనేది ఆవిరైపోకుండా ఉంటుంది మల్చింగ్ వేసుకోవడం వలన నల్ల తామర పురుగులు ఉధృత్తి తగ్గుతుందని తెలిపారు . మల్చింగ్ వేసుకున్నటువంటి రైతులకు ప్రభుత్వము 50 శాతం సబ్సిడీ ఇవ్వనుందని తెలిపారు మల్చింగ్ వేసుకున్నటువంటి రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లా శాఖ అధికారి వారి శ్రీనివాసరావు, నర్సంపేట ఉద్యాన శాఖ అధికారిని అ అల్లకొండ జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి జి .త్రివేణి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్యామ్ కుమార్ రైతులు పెద్ది మైపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి భాష బోయిన ఐలయ్య శ్రీను ఎల్లయ్య ఓరుగంటి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ద వహించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



వ్యక్తి గత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ద వహించాలని డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వచ్ నారీ స్వశక్తి పరివార్ ఆధ్వర్యంలో చర్మవ్యాది పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డా.వసంతకుమారి, వాసవి, రాకేష్, భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం -డీఐఈఓ

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష ్యం అని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ గారి ఆదేశానుసారం బుధవారం నర్సంపేట, నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించబడిన తల్లిదండ్రులుఆధ్యాపకుల(పీటీఎం) సమావేశాలల్లో పాల్గొని పలు అంశాలను తెలియ జేసారు. విద్యార్థుల, అధ్యాపకుల హాజరు మెరుగుదల కోసం ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ ఆర్ ఎస్) పద్దతిని, పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ సంస్థలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. కళాశాలల్లో వసతుల మెరుగుదలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసుకొని మైనర్ రిపేర్లు, ఆట సామాగ్రి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకోవాలని సూచించారు. కళాశాలల్లో నిర్వహించే అంతర్గత పరీక్షలు, పలు క్రీడాసాంస్కృతిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సర్వాంగీణ వికాసం కోసం ప్రభుత్వ పరంగా తీసుకునే చర్యల్లో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు సంపత్ కుమార్, టీచింగ్ , నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగిందాన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ..లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం అని, వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహాముత్తారం ఆజాంనగర్ నందు విడుతల వారీగా ఆశలకు, ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా, గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ , పీడియాట్రిషన్, ప్రసాద్, సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్

భూపాలపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం లాభాల వాటాను ప్రకటించడం జరిగిందని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి భూపాల్ పల్లి ఇంచార్జ్ నాగేంద్రబాబు (చంటి) వెల్లడించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు గత సంవత్సరం దసరా పండుగ సందర్భంగా లాభాల వాటాను కార్మికులకు ప్రకటించగా కాంట్రాక్ట్ కార్మికులకు సైతం 5000 చెల్లించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ దసరా పండుగ సందర్భంగా గత ఏడాది సింగరేణి సంస్థ అర్జించిన లాభాల నుండి కార్మికులకు 34!! వాటాను అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 5500 చొప్పున బోనసును అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో కొనసాగిన టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారికి లాభాల బోనస్ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు లాభాల బోనస్ చెల్లించుటకు సహకరించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, కోల్ బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలకు నాగేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన భవానీ స్వాములు

రేగొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :



మండలానికి చెందిన భవాని మాల ధారణ స్వాములు బుదవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బండి సంజయ్ ప్రతి ఏటా కరీంనగర్ పట్టనంలోని మహాశక్తిపీఠం అలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. ఈ క్రమంలో మండలానికి చెందిన 13మంది భవానీ మాల దరించిన స్వాములు బీజేపీ జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బండి సంజయ్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కలిసిన వారిలో పున్నం రవి, మైస భిక్షపతి, గండి తిరుపతి గౌడ్, సామల తిరుపతి రెడ్డి, ఎల్లండి నరేష్, సామల సురేందర్ రెడ్డి, కందుకూరి కృష్ణ, దేవాకారి ప్రతాప్, శివకృష్ణ, నరసింగరావు, గంధం శ్రీను, నాగరాజు తదితరులు ఉన్నారు.

## శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

భూపాలపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

భూపాలపల్లి జవహర్ నగర్ కాలనీ లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ శ్రీ దుర్గాదేవి ఆలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గంట జ్యోతి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉగ్యోగి వెలంగదుల శంకరయ్య – సుజాత లు దుర్గా అమ్మవారికి చేయించిన మకర తోరణంను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకుల వారికి అందచేయడం జరిగింది. అదే విధంగా భూపాలపల్లి మంజూరునగర్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి అభిషేకం, అర్చన మరియు చండీ పారాయణం నిర్వహించారు.



## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగిందాన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ..లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం అని, వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహాముత్తారం ఆజాంనగర్ నందు విడుతల వారీగా ఆశలకు, ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా, గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ , పీడియాట్రిషన్, ప్రసాద్, సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . బుధవారం భూపాలపల్లి కృష్ణ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో సింగరేణి వర్క్ పీపుల్ మరియు గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్ పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా, ప్రతీ సింగరేణి ఉద్యోగి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలంటే ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. సింగరేణి ఉద్యోగులు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెడితే ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటారని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి ్మ, అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

రేగొండ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరివారి ప్రీతం కు రేగొండ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ కు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు వెళ్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేశారు, శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి నగరివారి ప్రీతం పూలమాలవేసి నివాళులర్పించారు. కొడవటంచ ఆలయ డైరెక్టర్ కోలపాక సాంబయ్య, రాష్ట్ర నాయకులు దబ్బేట రమేష్, ఒరం సమ్మయ్య, మడికొండ శ్రీను, మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, మండల యువజన సంఘం అధ్యక్షులు కోయిల క్రాంతి, నాయకులు దాట్ల రమేష్, బొచ్చు రవి, బొల్లారపు భద్రయ్య, గడ్డం కొమురయ్య, మేకల శివ, పరునందుల రమేష్, బోట్ల రవి తది తరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి ఘటనలో బాధ్యులపై చర్యలు ఉంటాయి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఘటనలో బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు తెలిపారు. బుధవారం



జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం వైద్యులకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్యులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్, డాక్టర్ రాంరెడ్డి అన్ని విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వీధి వ్యాపారులకు అవగాహన సమావేశం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక పద్మశాలి భవన్‌లో వీది వ్యాపారులకు పీడి అర్బన్/డిఎంసి మెప్మా బి.విజయ అధ్యక్షతన బుధవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ కోఆర్డినేటర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ వీది వ్యాపారులు పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన ప్రాంతాల్లో వ్యాపారాలు చేయాలని సూచించారు. వివిధ హోటల్స్ శుభ్రమైన ప్రదేశంలో పెట్టాలని, చేతులకు గ్లౌజ్‌లు ధరించాలన్నారు. అదేవిధంగా లోక కళ్యాణ మేళాలో భాగంగా వీది వ్యాపారులను గుర్తించి ఈ నెల 17నుండి అక్టోబర్ 2వరకు మొదటి విడతగా రూ.15వేలు, రెండవ విడుతగా రూ.25వేలు, మూడవ విడుతగా రూ.50వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పోస్టల్ అధికారి మాట్లాడుతూ చిరువ్యాపారులకు పోస్టల్ క్యూర్ కోడ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వాటిని వ్యాపారులు వినియోగించుకొని తమ దుకాణాల్లో ప్రదర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్‌పిలు, ఆర్.పిలు, డాటా ఆపరేటర్ పాషా, చిరువ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



కార్మికుల హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు అన్నారు. బుధవారం స్థానిక వీరభవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల శ్రమను కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. మోడీ పాలనలో అన్ని రంగాల కార్మికులు,కర్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి పక్షాన ఏఐటియుసి పోరాడుతుందన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు ఎప్పటికప్పుడు క్లెయిమ్స్‌ను విడుదల చేసి ఆదుకోవాలని, కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలను చేస్తామన్నారు. ఈ సమావేశంలో వెలుగు శ్రావణ్, మంద శంకర్, జకరయ్య, శ్రీను, స్వామి, లక్ష్మీనర్సమ్మ, సౌమ్యశ్రీ, వరలక్ష్మి, పద్మ, సరిత, శేఖర్, శ్రీను, యాకయ్య, ప్రవీణ్, రమణ, మధుసూదన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్స్ ఏఐటియుసి అనుబంధం సంఘంలో 33సంవత్సరాల పాటు పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందిన చిర్ర లక్ష్మీనర్సమ్మను ఘనంగా సన్మానించారు.

## ముక్తార్‌పాషా వర్ధంతి సందర్భంగా ప్రముఖుల నివాళులు

బయ్యారం,సెప్టెంబర్24,ప్రభాతవార్త: మండలంలోని కొత్తపేట సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యుడు, ఇఫ్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్‌పాషా 5వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నిత్య నిర్బంధంలో సైతం విప్లవ రాజకీయాల వెలుగులో చివరిశ్వాస వరకు ముక్తార్‌పాషా పనిచేశాడన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సభలో బండారి ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఐకే పద్మ, యాకన్న, పుల్లన్న, సక్రు, వీరభద్రంలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ, పూనెం బిక్షం, వీరభద్రం, వెంకన్న, మురళి, బిక్షం, రాకేష్, నర్సింహా, హోలీ, యాకుబ్‌పాషా, భద్రయ్య, రవి, వీరభద్రం, సోమక్క, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ సంస్థల విలీన సభ విజయవంతం

బయ్యారం,సెప్టెంబర్24,ప్రభాతవార్త:



సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రటిక్ రివల్యూషనరీ(ఎన్డిఆర్)రెండు విప్లవ సంస్థల విలీన సభ బుధవారం ముక్తార్‌పాషా ప్రాంగణంలో నిర్వహించారు. ముందుగా బయ్యారం సంత రోడ్ నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మేక రాంరెడ్డి, నసప సొమ్మయ్యల అధ్యక్షతన జరిగిన సభలో ఆయా పార్టీల రాష్ట్ర నాయకులు అశోకన్న, అనంతరెడ్డిలు మాట్లాడుతూ విప్లవోద్యమంలో మితవాదం, అతివాదం తీవ్ర నష్టాలు కలిగించిందని, మితవాదం విప్లవోద్యమానికి తీవ్ర ప్రమాదకరంగా మారిందన్నారు. దేశంలో పాలకవర్గాలు స్వదేశి, విదేశీ సంపన్న వర్గాలకు సేవ చేస్తున్నాయని దేశ సంపదను దోచిపెట్టడంలో మునిగాయన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని ప్రయోగిస్తూ లౌకిక శక్తులను, విప్లవ శక్తులను, ప్రశ్నించే గొంతులను హత్యచేయడం, ప్రశ్నించే గొంతులపై నల్ల చట్టాలను ప్రయోగించి జైళ్లలో పెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రతిఘటన పోరాటాలే మార్గమని, అమరుల త్యాగాలు, వారు కలలను నిజం చేయడానికి సిపిఐ(ఎం.ఎల్)న్యడెమోక్రసిగా వర్గ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఊక్లా, మల్లేష్, మధార్, ఐకమ్మ, శ్రీనివాస్, రాంసింగ్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాపారావు, రామచంద్రు, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కవిత, యాకయ్య, నారాయణ, బుజ్జయ్య, దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

గార్ల,సెప్టెంబర్24,ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని మహాత్మగాంధీ శతజయంతి నుండి జరుపుకుంటున్నామని, జాతీయ సేవా పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సామాజిక సేవ ద్వారా విద్యార్థుల్లో మానసిక పరిపక్వత రావాలని, తద్వారా సమాజం పట్ల సేవా దృక్పథం పెంపొందించుకుంటారని విద్యార్థుల్లో విశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల రవీందర్, సీనియర్ అధ్యాపకులు చాంప్ల, ప్రసాదరావు, సోమన్న, సత్యనారాయణ, జోగియా, నాగేశ్వరరావు, రాంబాబు, రాకేష్, రమణ, లవకుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డైలీ వెజ్ వర్కర్లకు గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

**-ఎంపి క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా, ఎంపికి వినతి అందజేత**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్24,ప్రభాతవార్త: డైలీ వేజ్ వర్కర్లకు గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. డైలీవెజ్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటియు ఆధ్వర్యంలో ఎంపి క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఎంపి బలరాంనాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మధు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టళ్లలో డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్‌టైం వర్కర్లుగా పనిచేస్తున్న వారికి గత 30సంవత్సరాలుగా గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 64 ప్రకారం యదావిదిగా వేతనాలు చెల్లించాలని, 212జీవోను సవరించి 2014నాటికి ఐదు సంవత్సరాలు ఉన్న వారందరిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమ్మెను ఉదృతం చేస్తామని తెలిపారు. మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎంపి హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాయకులు తాజుద్దీన్, మహేష్, నాగేశ్వరరావు, మహేష్, రాంబాబు, ముత్తయ్య, నాగరాజు, మంగిలాల్, వెంకన్న, కుమార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్

నెల్లికుదురు, సెప్టెంబర్ 24, ప్రభాత వా

గత మూడు రోజులుగా నెల్లికుదురు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 44వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు ముగిసినట్లుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. కార్యక్రమంలో షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జనరల్ శ్రీ జిత్రాజ్ తోమర్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలం రజిత 33



జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుమారు 60 మంది టెక్నికల్ అఫీషియల్సు 800 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పోటీలలో క్రీడాకారులు తమ అత్యుత్తమమైనటువంటి ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షూటింగ్ బాల్ అనే క్రీడకు భారతదేశంలో అన్ని సెంట్రల్ ఉన్నటువంటి డిపార్టుమెంటులో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క క్రీడను తెలంగాణ రాష్ట్రంలో ప్రోత్సహిస్తే తెలంగాణ క్రీడాకారులకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం మంగళపెల్లి శ్రీనివాస మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు ప్రతిభ ఆధారంగా గెలుపు ఓటలను సమానస్ఫూర్తితో తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ పోటీలలో సుమారు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ లో నవంబర్లో జరుగు క్రీడలకు పంపుతారని తెలిపారు వీరికి శిక్షణ మరియు నైపుణ్యాల తెరపిధిని ఇచ్చి సుమారు పది రోజులు కోచింగ్ క్యాంపు నిర్వహించి వీరికి శిక్షణ ఇస్తారు అత్యంత వైభవ పిత్తంగా జరిగినటువంటి ఈ యొక్క క్రీడలు నెల్లికుదురు పట్టణానికి వన్నెతెచ్చినట్లు తెలిపారు ఇంత మారుమూల గ్రామమైనప్పటికీ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనానికి వసతులు రాష్ట్ర షూటింగ్ వల్ల చూసిన తరఫున చేయడ

# సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ వర్ధంతి సభలు

నెల్లికుదురు, సెప్టెంబర్ 24, ప్రభాతావా

మ్తండల కేంద్రంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ముక్తార్ ఖిపాశన్న కామ్రేడ్ ఫైలా చంద్రక్కలకు జోహార్లు అర్పిస్తూ జాటోతు బిక్షపతి అధ్యక్షన బుధవారం వర్ధంతి సభ నిర్వహించార్లు. సందర్భంగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ ముత్తార్ పాషాన్న సెప్టెంబర్ 24 రోజున యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ పొట్టన పెట్టుకుంది కామ్రేడ్ ఫైలా చంద్రక్క శ్రీకాకుళం సాయుధ పోరాట యోధురాలు రాష్ట్ర కమిటీ సభ్యురాలు సెప్టెంబర్ 23న2020 రోజున పెట్టుబడి దాష్టికానికి జన్మించిన కోవిడ్ 19 శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు ప్రతిఘటన పోరాట విప్లవ శిఖరాన్ని నేలకు వాల్చిందని కొనియాడారు. ఈ వర్ధంతి శుభ కార్యక్రమంలో కామ్రేడ్ భీముడు రాజు రామ్ సింగ్ ఆగయ్య జ్యోతి సుజాత వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## 2 సంల్లోనే నియోజకవర్గానికి రూ.5 వందల కోట్ల నిధులు

## డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నరసింహుల పేట సెప్టెంబర్ 24 ప్రభాత వార్త

డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నూతన దేవస్థానం పాలకమండలి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గాన్ని ఐదు సంవత్సరాలు లోపు అన్ని రంగాలలో అబి .వృద్ధి చేసి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఆదర్శ



నియోజకవర్గంగా తీర్చిది ద్దరుకు కృషి చేస్తానన్నారు ఇప్పటికే డోర్నకల్ నియోజకవర్గంలోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో గ్రామాభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు పోవడం జరిగిందన్నారు ఒకవైపు అభివృద్ధి మరోవైపు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే రైతులకు రుణమాఫీ రైతు పంటలకు పెట్టుబడి సాయం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర సన్నరకం వరికి 500 రూపాయల బోనస్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్ కల్యాణ లక్ష్మి 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ ఈ విధంగా సంక్షేమ పథకాలు సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గానికి 500 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఇదే కాకుండా డోర్నకల్ నియోజకవర్గం లోని రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని మరిపెడ కేంద్రంగా వ్యవసాయ మార్కెట్ కోసం ముఖ్యమంత్రి కి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు అనంతరం 45 మందికి 45 లక్షల ఐదువేల 200 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు కాంగ్రెస్

# గంజి కళావతి దశదినకర్మకు హాజరైన ఎంపీ బలరాం నాయక్

ఇనుగుర్తి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి తల్లి గంజి కళావతి ఇటీవల మృతి చెందగా వారి దశదిన కర్మ బుధవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి హాజరై గంజి కళావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం ఇదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశా కమిటీ మెంబర్ గుజ్జునూరి బాబురావు సతీమణి గుజ్జునూరి రామ తార సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దసురు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్ రెడ్డి, చందు, కాలేరు శివాజీ, శ్రీనివాస్, యాకాంతం, మురళి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

# ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 24, ప్రభాతావా

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. ఈసం నారాయణ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



5వ రోజున బుధవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు విళీళీ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్. ఈసం నారాయణ, స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసరెడ్డి లు హాజరై మాట్లాడుతూ రక్తదానం అనేది కేవలం సేవ కాదు, సమాజానికి ఇచ్చే గొప్ప కానుకని, ఆసుపత్రుల్లో ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అత్యవసరం అవుతుందని, ఒక్క బాటిల్ రక్తం ద్వారా మూడు ప్రాణాలను రక్షి ంచవచ్చని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని, రక్తదానం ద్వారా ఇతరుల ప్రాణాలను రక్షి ంచగలరన్న ఆత్మసంతృప్తి ప్రతి రక్తదాతకు లభిస్తుందని అన్నారు. విళీళీ వాలంటీర్లు సేవా భావాన్ని ఆచరణలో చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని జరగదని, దానికి బదులుగా శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి వేగవంతమవుతుందని, రక్తహీనత, గుండె సంబ ంధిత సమస్యలు తగ్గుతాయని, 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయ స్సు కలిగిన ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సురక్షి తంగా రక్తదానం చేయ వచ్చని అన్నారు. సమాజంలో రక్తదానం గురించి ఉన్న అపోహలు తొలగి ంచడం అత్యవసరం అన్నారు.

# నూతన పాలకవర్గం ఎన్నిక

నరసింహుల పేట సెప్టెంబర్ 24 ప్రభాతవా

మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు దేవాలయ చైర్మన్ గా వేముల విజయపాల్ రెడ్డి ధర్మకర్త మండలి సభ్యులుగా ధర్మారపు రాములు, మేక సుధాకర్ రెడ్డి, గాడుదుల సోమలింగం, ఉంగరాల మధుసూదన్, బానోతు జ్యోతి, నందనాచార్యులు లను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ పార్టీ నాయకులు పోలపెల్లి రజినీకాంత్ రెడ్డి, కడుదుల రామకృష్ణ, వెన్నం రవీందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, ఒరుగంటి శ్రీకాంత్ నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు రేఖ అనిల్, యాకయ్య, నిమ్మల శ్రీను గౌని యాదగిరి రవి యాకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనడం అప్రజాస్వామికం

*గూడూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనడం అప్రజాస్వామికమని, అనాగరికమని ఇది రాజ్యాంగ పరంగా లంబాడీలు కలిగి ఉన్న హక్కులను కాలరాచే చర్య అని లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జెఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ అన్నారు. గూడూరులో బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాలో ఉన్న లంబాడీలు



చట్టబద్ధంగానే రిజర్వేషన్ల సౌకర్యం పొందుతున్నారని, దీనిని ఓర్వలేని కొంతమంది చేస్తున్న కుట్రలో భాగమే నేడు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని చేస్తున్న ప్రచారమన్నారు. చట్టబద్ధత గురించి తెల్సుకునే విశయం సుప్రీంకోర్టు పరిధిలో ఉండగానే లంబాడీలను అవమానపరిచే విధంగా మాట్లాడడం సంరైందికాదన్నారు. లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా జరుగుతున్న దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు, లంబాడీలు చట్టబద్ధంగానే రిజర్వేషన్లు పొందుతున్నారని ప్రభుత్వానికి తమ గళం వినిపించేందుకే లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జెఏసి ఆధ్వర్యంలో 'ఛలో మానుకోట'కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే తరచుగా ఈ వివాదానికి తెరలేపుతున్నారని, రెండు సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమస్య మరింత జఠిలం కాకముందే సిఎం చొరవ తీసుకొని ఇరువర్గాలతో చర్చలు జరపాలని, లంబాడీలకు చట్టబద్ధంగా అందుతున్న రిజర్వేషన్ల గురించి స్పష్టత ఇవ్వాలని అన్నారు. అటు ఆదివాసీలకు ఇటు లంబాడీలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగ ఫలాలు సమానంగా అందేవిధంగా చూడాల్సిన భాధ్యత పాలకులపై ఉందని అన్నారు. తండాలు, గుడాలు అభివృద్ధి చెందిననాడే సమాజ అభివృద్ధి చెందుతుందన్నారు. రిజర్వేషన్ పరిరక్షణపై ఈనెల 28న మహబూబాబాద్‌లో నిర్వహిస్తున్న లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ, సభకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు భూక్య బాలు, గుగులోతు హరి, వాంకుడోతు గోపినాథ్, వాంకుడోతు కటార్‌సింగ్, బానోతు రాజ్‌కుమార్, బానోతు మంగీలాల్, బానోతు లక్ష్మణ్, బానోతు నర్సింహా, బోడ శరత్, వీరు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి శివారు శివతండాకు చెందిన అజ్మీర కమలమ్మ కుటుంబ సభ్యులను పిఎసిఎస్ ఛైర్మన్ చల్ల లింగారెడ్డి బుధవారం పరామర్శించారు. కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో కృష్ణనాయక్, వెంకటొరెడ్డి, సురేష్, హరి పాల్గొన్నారు.

గుండెంగలో....

మండలంలోని గుండెంగ గ్రామపంచాయతి వర్కర్ ఎర్రబెల్లి కరుణాకర్ ఇటీవల మృతి చెందగా ఆ గ్రామ కుల పెద్దలు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సాయంగా బియ్యం అందజేసారు. కార్యక్రమంలో కందిక రమేష్, పెద్ద ఐలయ్య, చిన్న ఐలయ్య, మైదం రాములు, ఎల్లయ్య, యాకయ్య, సురేష్‌కృష్ణ, శంకర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కొమురయ్య, దామోదర్ పాల్గొన్నారు.



## వ్యవసాయ రుణాలపై అవగాహాణ : మేనేజర్ ప్రవీణ్

*నెల్లికుదురు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని నైనాలలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలపై అవగాహాణ నెల్లికుదురు స్టేట్ బ్యాంక్ మేనేజర్ తోట ప్రవీణ్ గ్రామంలోని సిఎస్‌పి రేణుక సురేష్ మినిబ్యాంక్ నిర్వాహకుల ఆవరణలో బుధవారం



అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌బిఐ డెస్కు మేనేజర్ శివ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.... రైతులు బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను ప్రతి సంవత్సరం తప్పని సరిగ్గా చెల్లించి తీసుకోవడం ద్వార వారి వ్యక్తి గత సిబిల్ స్కోర్ పెరుగుతుందని, ఇలా కాకుండా రుణాలు తీసుకుని ప్రతి సంవత్సరం చెల్లింపు చేయకుండా మొండి బకాయికింద పడి సిబిల్ స్కోర్ తగ్గిపోవడం ద్వార అరైతులకు భవిష్యత్‌లో ఏ విదమైన రుణసహాయం పొందకుండా మొండిబకాయికింద పడిపోతారన్నారని, ఈ పరిస్థితి రైతులు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డు అఫీసర్ సృజన్, ఎఫ్ఏఓ దవ్వు కంటి మదు, సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ర్యాలీ సభను జయప్రధం చేయండి :ఎల్‌హెచ్‌పిఎస్

*నెల్లికుదురు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

ఈ నెల 28న మహబూబాద్ జిల్లా కేంద్రంలోని నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు గిరిజన బిడ్డలు లంబాడీలు అధికసంఖ్యలో హాజరైౖ విజయవంతం చేయాలని మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు కరుణావత్ వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఎల్ఎచ్‌పిఎస్ మండల అద్యక్షులు జాటోతు వీరన్న నాయక్ అద్యక్షతన స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లంబాడీ నాయకుల సమక్షంలో సంబందిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారతదేశంలోనే అత్యధిక లంబాడీలు కలిగిన పార్లమెంట్ మానుకోట పార్లమెంటని, ఈ మానుకోట పోరాటాల గడ్డలో లంబాడీలకు జరుగుపోతున్న అన్యాయాన్ని ప్రతిఘటించడానికి చేపట్టనున్న ఆత్మగౌరవ సభకు మండలం నుండి వేలాధిసంఖ్యలో లంబాడీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడా లక్ష్మణ్ నాయక్, జైవిందర్ నాయక్, బీమఢ నాయక్, హన్మంతునాయక్, బొజ్యానాయక్, శంకర్‌నాయక్, నారాయణ నాయక్, ప్రకాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## చెట్ల పొదల తొలగింపు

*గంగారం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*

కొత్తగూడ ఇల్లందు ప్రధాన రహదారిపై బంగారం మండలంలో ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను మంగళవారం జెసిబి సాయంతో తొలగించారు. పిచ్చి మొక్కలు పెరుగుతూ రోజురోజుకూ రోడ్డుపైకి



వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనలు కనబడక ప్రమాదాలు జరిగి ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసాయి. గత నెల అంబులెన్స్ ఢీకొని ఒకరు మృతి చెందగా ఆ తర్వాత కూడా టాటా మ్యాజిక్, స్కూటర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు గాయాలపాలయ్యారు. ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె ఆదేశంతో స్థానిక మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, కోదండరామ ఛైర్మెన్ సైప సురేష్, గంగారాం ఎస్ ఐ రవికుమార్ ఆధ్వర్యంలో జేసిబి సహాయం తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం అభినదనియం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచ సారయ్య, కునూరి అశోక్, గుండగని శ్రీధర్, ప్రతాపాన్ని శ్రీకాంత్, మలే రాజేష్, గండు నవీన్, అజయ్, సంతోష్ పోలీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దుర్గామాతకు పూజలు

*గూడూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత భక్తుల పూజలందుకున్నారు. తొమ్మిది రోజుల పాటు రోజుకో అవతారంలో అమ్మవారిని భక్తులు కొలుచుకునే విశయం తెలిసిందే. కాగా బుధవారం గూడూరులోని సనాతన శివాలయంలో అమ్మవారికి పసుపు రంగు చీర ధరింపజేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా సాయిబాబా గుడిలో, నర్సంపేట రోడ్డులోని బేకరి సమీపంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కూడా బుధవారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో కొలుచుకున్నారు. మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో కూడా అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో మూడో రోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణతో దుర్గామాతకు పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

*గూడూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త*

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, సమాజం పట్ల సేవా దృక్పథం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి సమాజం పట్ల తమ భాధ్యతను గుర్తెరగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సిహెచ్ చిట్టిబాబు, అధ్యాపకులు అరవింద్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో ఆయాలు కరువు

**-టీచర్లే ఆయాలుగా సేవలు**
**-ఖాళీగా ఉన్న ఆయాల కొలువులు**
**-అంగన్వాడి ఆయాల నియామకం చేపట్టాలని కోరుతున్న మండల ప్రజలు**
**-ప్రభుత్వ ప్రకటన వెలబడగానే నియామకాలు**
**డి డబ్ల్యు ఓ రాజమణి**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

చిన్నారి బాలబాలికల సంరక్షణార్థం,గర్భిణీ స్త్రీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలలో ఆయాలు కరవయ్యారు. గత రెండు సంవత్సరాల పైబడి నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి సెక్టర్ లో 28 అంగన్వాడి సెంటర్లు ఉండగా కేవలం 22 మంది మాత్రమే ఆయాలు కొనసాగుతున్నారు. రుద్రగూడెం సెక్టర్ లో 29 అంగన్వాడి సెంటర్లు ఉండగా 13 మంది ఆయాలు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. నల్లబెల్లి సెక్టర్ కింద 6 ఆయాల పోస్టులు ఖాళీగా ఉండగా రుద్రగూడెం సెక్టర్ కింద 17 మంది ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా మండలంలో అంగన్వాడీ సెంటర్లో 23 మంది ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లే ఆయాలుగా మారి బాలబాలికలకు భోజనంవండి వడ్డించడం వారిని చూసుకోవడంతో పాటు నిత్యం అంగన్వాడి సెంటర్ తో పాటు పరిసరాలను శుభ్రంపరిచే పనులు చేపట్టడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. ఇలా అదనపు పని చేయడంతో పని భారం పెరుగుతుందని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండున్నర సంవత్సరాల కాలం నుండి ఈ అంగన్వాడి ఆయాల పోస్టులు భర్తీ కాకపోవడంతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు తెలిపారు. చిన్నారి బాల బాలికలకు ఆటలు ఆడించి గోరుముద్దలు తినిపించే విధంగా అమ్మలాంటి ఆయాలు అంగన్వాడీ సెంటర్లలో ఉండకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్క నల్లబెల్లి మండలంలోనే మొత్తం 23 అంగన్వాడి ఆయాల పోస్టులు ఖాళీగా ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలంలో వందలాది అంగన్వాడి సెంటర్లలో ఆయాల పోస్టులు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా అంగడి వాడి సెంటర్లలో కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ ఇటు ప్రభుత్వం అటు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు నియామకాలు చేపట్టకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వ కొలువుల కోసం ఎదురుచూస్తున్న యువతకు సైతం కొలువులు ఖాళీగా ఉన్న శాఖలో అవకాశం ఉన్నచోట కొలువులు కల్పించాల్సిన ప్రభుత్వం కల్పించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అర్హత గల మహిళలకు ఖాళీగా ఉన్న అంగన్వాడీ సెంటర్లలోపనిచేసే ఆయాల పోస్టుల్లో కొలువుల నియామకాలు చేపట్టి పూర్తిగా భర్తీ చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**-ప్రభుత్వ ప్రకటన వెలబడగానే నియామకాలు...!**
**-డి డబ్ల్యు ఓ రాజమణి**



గత కొంతకాలంగా అంగన్వాడి సెంటర్లలో ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిలో నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సంబంధిత శాఖ జిల్లా అధికారి.(డి డబ్ల్యూ ఓ) రాజమణి తెలిపారు ఖాళీగా ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఆయాల పోస్టుల కోసం ప్రభాతవార్త సంబంధిత జిల్లా శాఖ అధికారిని వివరణ కోరగా... ఆమె మాట్లాడుతూ రోస్టర్ పద్ధతి తో పాటు ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా నియామకం చేపట్టడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ప్రభుత్వ ప్రకటన వెలబడగానే అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## యువత సన్మార్గంలో పయనించాలి

**నిషేధిత పదార్థాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు**
**కాటారం డిఎస్పి సూర్యనారాయణ మెట్ పల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

**మహాదేవపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బుధవారం మహాదేవపూర్ మండలం మెట్ పల్లి గ్రామంలో కాటారం డీఎస్పీ సూర్య నారాయణ, మహాదేవ పూర్ సిఐ వెంకటేశ్వర్లు తో కలిసి కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డి సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సూర్య నారాయణ మాట్లాడుతూ..21 వాహనాలను తనిఖీ చేసి, 03 నెంబర్ ప్లేటు లేని వాహనాలను సిజ్ చేసి, 13 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారని తెలిపారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గంజాయి, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, అలాగే రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. కొత్తవారు ఎవరు ఊరిలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. ఊరిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలపడం జరిగింది. అలాగే పది లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై2 కె.భగవత్, మహాదేవపూర్ ఎస్ఐ పవన్, ఎసై 2 శశాంక్, ఎస్సై పలిమెల రమేష్, టీజీఎస్పి పార్టీ, స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బోధకులు - ఆయాపోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ప్రాథమిక పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విభాగంలో బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి, ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాగా రెండు పోస్టులు మంజూరు చేశారని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు.ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్‌కు కనీస అర్హతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బోధనలో పూర్వ అనుభవం కలవారికి వితంతువులు కు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు.ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18సంవత్సరంల నుండి 44సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనంగా ప్రతీ విద్యా సంవత్సరానికి 10నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. బోధకులకు 8వేలు, ఆయాలకు 6వేలు గౌరవవేతనం చెల్లించడం జరుగుతుందని ఈనెల 24వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీవరకు స్వీకరిస్తారన్నారు.

# యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.బుధ వారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు.పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని,ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుండా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధను ఆదుకోవాలి

గార్ల, సెప్టెంబర్24, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో పట్టణంలోని పుట్టకోట బజార్‌కు చెందిన జయశ్రీని అనాదగా కాలం వెల్లదీస్తుందని దాతలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితె పట్టణానికి చెందిన జయశ్రీ తల్లిదండ్రులు వీరబ్రహ్మాచారి, మల్లికాంబలను కోల్పోయి, మరోవైపు మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన భర్త జార్జికి దూరమై గత రెండు సంవత్సరాల నుండి గార్ల రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై అనాదగా బ్రతుకు జీవనం సాగిస్తుంది. అనాదను గమనించిన వజ్రం నాగేశ్వర్‌రావు బుధవారం ఆమెకు రెండు చీరెలు, టవల్, రెండు దుప్పట్లు, 500నగదును అందజేశారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ అనాదను ఆదుకోవాలని కోరారు. ఈశ్వర్‌లింగం, మాలోతు శాంతికుమార్, జాన్‌ఖాన్, భూక్య నాగేశ్వర్‌రావు, పళ్ల నర్సయ్యా, పిల్లల వీరస్వామి, రాజశేఖర్, సిద్ధార్థ, యాకుబ్‌పాషా, తోడేటి శ్రీనుగౌడ్ పాల్గొన్నారు.

## హైవే రోడ్డుపై సీసీ కెమెరాల ఏర్పాటు

బయ్యారం, సెప్టెంబర్24, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం మండలంలో పోలీసులు నిఘా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. అధునాతన టెక్నాలజి కలిగిన సీసీ కెమెరాలను అమర్చే విధంగా బయ్యారం పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇల్లందు–మహబూబాబాద్ హైవేపై రామాలయం నుండి రామచంద్రాపురం వెళ్లే మార్గంలో ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మండలంలో అసాంఘిక చర్యలు జరుగకుండా కెమెరాల సహాయంతో పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని స్థానిక ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాజావుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ఆవరణలో తంగేడు బంతి పూలతో అలంకరణ చేసి కళాశాల మైదానంలో బతుకమ్మను మహిళా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు కళాశాల మైదానం రంగుల హరివిల్లుగా మారింది. బతుకమ్మ పాటలతో డాన్స్ లతో కళాశాల మైదానం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోట ఉష ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, జ్యోత, మయూరి, మంజుల మాధవి, రేణుక, స్మిత, స్వర్ణలత, రజిత, రాఘవేంద్ర చారి, రాయలింగు, పాషా, శ్రీధర్ వాసీద్, కృష్ణ, అరవింద్, సుదర్శన్, సమ్మయ్య, సరేందర్, శేఖర్, మనోహర్, శ్యాం, రాజలింగు, రవి, పద్మ పాల్గొని బతుకమ్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## మర్రిగూడెంలో దుర్గాదేవి మాతకు ప్రత్యేక పూజలు

గార్ల, సెప్టెంబర్24, ప్రభాతవార్త:



దేశీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మర్రిగూడెంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాత అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాలాధారణ భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. పూజారి కాంతారావు, భక్తులు పాల్గొన్నారు.

## ఐదునెలలు నిండిన గర్బిణీస్త్రీలకు టిప్పా స్కానింగ్ చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :

మారుమూల గ్రామాల్లో గర్బిణీస్త్రీలు ఉంటే వారిలో ఐదునెలలు నిండినవారికి తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను, టిప్పా స్కానింగ్ పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తో పాటు వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశమున్నందున మండలాల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేరోగుల పట్ల మర్యాదగా నడుచుకొని వారికి సరైన వైద్యచికిత్సలు అందించి తగినన్ని మందులు అందజేయాలన్నారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామాల్లో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని రోగులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చైతన్య, డీపీఎంవో పాయం శ్రీనివాస్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓపెన్‌కాస్ట్‌ల్లోని వర్షపు నీరు రోడ్లపైకి వస్తున్నాయి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24 :

మణుగూరు ఏరియా ఓపెన్‌కాస్ట్‌ల్లోని వర్షపునీరు మణుగూరు పట్టణంలోని రోడ్లపైకి వస్తున్నాయని, ఈ వరద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షంపడగానే పెద్దఎత్తున వరద ప్రధాన రహదారితో పాటు ఇండ్లలోకి వస్తుందని, వరదను అరికట్టే విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టకపోవడం శోచనీయమన్నారు. మణుగూరు పట్టణంలోని డ్రైన్లు, అంతర్గత రోడ్లు మురికి కూపాల్లా తయారై కంపువాసన వస్తున్నాయని, పారిశుధ్య పనులు నిర్వహించడంలో మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాల్వలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## దళిత ప్రజా సంఘాల నాయకుల ఘన సన్మానం

నెక్కొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కారింగుల సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాదిగ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గారి నీ ఆదర్శంగా తీసుకొని గత 15 సంవత్సరముల నుండి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎనలేని సేవలు అందించినారు. వారి కృషికి ఫలితంగా రాష్ట్ర నాయకత్వం గుర్తించి జిల్లా అధ్యక్షునిగా2 వ సారీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంకా మునుముందు ప్రజా సమస్యలతో పాటు సామాజిక సేవలో కూడా ముందుండి నడిపించుకుంటూ భవిష్యత్తులో అనేక పదవులు పొందాలని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు అందరూ ఐక్యతతో బహుజన రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని ఈ సమావేశంలో కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్, జిల్లా ముఖ్య సలహాదారులు కొంగర సూర్య రావు. జిల్లా ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య, జిల్లా నాయకులు తడుగుల జనార్ధన్, జిల్లా నాయకులు గారే శ్యామ్ ప్రసాద్, కానుకుర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద దంపతుల హత్య కేసులో రెండవసారి సిబిఐ అధికారుల విచారణ

మంథని ప్రభాతవార్త;

సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణిల హత్య కేసు పై బుధవారం రెండవసారి సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతుల హత్య కేసు సిబిఐ చేతికి వెళ్లిన తర్వాత తొలిసారిగా గత వారం రోజుల క్రితం మంథని కి వచ్చిన సిబిఐ అధికారులు తిరిగి రెండవసారి బుధవారం మండలంలోని గుంజపడుగు గ్రామానికి వెళ్లి వామనరావు తల్లిదండ్రులను అతని సోదరుని విచారించారు. బుధవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి వచ్చిన సిబిఐ అధికారులు గుంజ పడుగు గ్రామానికి వెళ్లి న్యాయవాది వామన్ రావు తండ్రి కిషన్ రావు ను అదేవిదంగా తల్లి తో పాటు సోదరుడు ఇంద్రశేఖర్ ను న్యాయవాద దంపతుల హత్య కేసు కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల వ్యవధిలోనే రెండవసారి సిబిఐ అధికారులు మంథని మండలంలో విచారణ చేపట్టడంతో ఈ కేసు వేగవంతంగా ముందుకు సాగుతుందని పలువురు భావిస్తున్నారు. దాదాపు రెండు గంటలపాటు సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించడం విశేషం.

## మంథనిలో ఆకట్టుకున్న లక్ష గాజుల బతుకమ్మ

మంథని ప్రభాతవార్త:

బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం రాత్రి అందరి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష గాజుల బతుకమ్మ సంబరాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. లక్ష గాజులతో ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మను ఏర్పాటు చేసి



మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళలు కోలాటాలతో పాటు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆటలు పాటలు, పాడారు. కాగా లక్ష గాజులతో తయారుచేసిన బతుకమ్మను తిలకించడానికి మంథని పట్టణంలోని పలువురు మహిళలు ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళ గౌరవ అధ్యక్షురాలు రేపాల ఉమాదేవి, అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, ప్రధాన కార్యదర్శి రావికంటి స్వరూప, కోశాధికారి ఎల్లంకి రాధిక, కుక్కడపు కళ్యాణి, కుక్క డపు సుమతి , సంధ్య, పాత శివాని తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పరకాల డిపో డీలక్స్ బస్సు ప్రయాణికులకు శుభవార్త

దసరా సందర్భంగా డీలక్స్ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా బహుమతులు

సెప్టెంబర్ 24, ప్రభాతవార్త.



పరకాల :ఆర్టీసీ దసరా పండుగ సందర్భంగా వి సి అండ్ ఎండి సజ్జనార్ మరియు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశానుసారం పరకాల డిపోలో సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6 వరకు అన్ని డీలక్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా తీయబోతున్నట్లు పరకాల డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పై బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్, మరియు చిరునామా రాసి బస్టాండ్ లో ఏర్పాటుచేసిన బాక్స్ లో వేయాలని అన్నారు. అక్టోబర్ 8న లక్కీ డ్రా తీస్తామని విజేతలకు మొదటి బహుమతిగా 25 వేలు, రెండవ బహుమతిగా 15 వేలు, మూడో బహుమతిగా 10 వేలు నగదు బహుమతులు లభిస్తాయి అన్నారు. ఈ బహుమతులు వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోలకు కలిపి వరంగల్ రీజినల్ ఆఫీసులో ముగ్గురిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి పైన పేర్కొన్న బహుమతులు ఇవ్వబడతాయని డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రయాణికులు ఈ సదవకాశాన్ని ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బహుమతులు అందుకోవాలని అన్నారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సెప్టెంబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



: బుధవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఐదవ కార్యవర్గ సమావేశమును డాక్టర్ చందా మల్లయ్య హనుమకొండ జిల్లా వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ రోడ్డు లోని సాయి ఎంక్లేవ్ ప్రదేశంలో జరిగినది. ఈ కార్యక్రమానికి సాంబారి సమ్మ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దుస శివ శంకర్, అసోసియేట్ అధ్యక్షులు కొంగ వీరస్వామి, ఇంటలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్ హాజరైనారు. ఈ సమావేశం లో ఉమ్మడి జిల్లా పోపా అధ్యక్షునిగా శ్రీ వలస సుధీర్ ప్రముఖ న్యాయవాది గారిని గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ రామస్వామి ని డాక్టర్ కూరపాటి రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా భద్రకాళి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు హనుమకొండ జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా బింగి సతీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దాపురం వేణు నయీమ్ నగర్ స్థిరవాసి ని, చిట్టి పెల్లి దేవిక ని మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆ మూడు కమిటీల కార్యవ్వర్గ ను నూతనంగా ఏర్పరిచారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీలు ధైర్యం చేసి అన్ని పదవులలో నిలబడాలని ఆ సంఘాలకు ప్రాతినిధ్యంగా జిల్లా సంఘం చేయూతనిస్తుందని అదేవిధంగా నూతనంగా హన్మకొండ జిల్లాలో ఒక సేవ టీం ఏర్పడి ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకునే విధంగా కార్యక్రమము ఉంటుందని జిల్లాలో పద్మశాలి సంఘం పక్షాన జిల్లా న్యాయ సేవాధికార ఆధీనంలో మీడియేషన్ సెంటర్ కూడా ఏర్పరిచామని, దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని హన్మకొండ నడి పట్టణంలో ఏర్పరచడానికి తీర్మానించారు. హనుమకొండ పద్మశాలి లందరూ పార్టీలకతీతంగా ఉండి వర్గ భేదాలు లేకుండా మన పద్మశాలీలు ఉమ్మడిగా కార్తీక వనభోజనాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల కార్యవర్గాలు, డివిజన్ వర్గాలు, పరపతి సంఘాలు, మరియు ముంద్రాతి కృష్ణమూర్తి, గుండు సదానందం జానకిరాములు గుర్రపు ప్రసాద్ వెళ్తే వెంకటేశ్వర్లు కామెడీ మల్లేష్ రాజన్న తౌటం విజయేందర్ లక్ష్మీనారాయణ వడ్నాల సత్యనారాయణ వెంకటరమణ రవీందర్ గాదే శంకరయ్య హాజరైనారు. ముగింపు సమావేశానికి పాసికంటి రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా అన్నపురెడ్డిపల్లి మండల వాసులు నియామకం

బిఎఫ్ఎసి కమిటీ సభ్యులు దుబ్బాకుల రాము,భీమిరెడ్డి కవిత రాణి,వేముల శిరీష, పొట్ట నాగవెంకటలక్ష్మి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులు మీదుగా నియామక పత్రాలు శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,శ్రేణులు

అన్నపురెడ్డిపల్లి,సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):





అశ్వారావుపేట బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా మండలంలోని రాజాపురం గ్రామానికి చెందిన దుబ్బాకుల రాము,భీమిరెడ్డి కవితరాణి,పెద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వేముల శిరీష,తాటి బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పొట్ట నాగవెంకటలక్ష్మి లు బుధవారం నియమితులయ్యారు.రైతులకు వ్యవసాయంలోని నూతన సాంకేతికత,ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు,విధానాలు, మార్గదర్శకాలు,రైతుల సమస్యలు,సలహాలను అభియానం చేసేందుకు బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలను రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందజేశారు.ఈ సందర్భంగా సభ్యులకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యాయవాదుల తో ఆత్మీయ సమ్మేలనానికి న్యాయమూర్తిని హాజరు కావలసిందిగా ఆహ్వానించిన బార్ అసోసియేషన్



కొత్తగూడెం లీగల్ , ప్రభాతవార్త, సెప్టెంబర్ 24

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జె. శ్రీనివాస్ ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గం బుధవారం నాడు హైకోర్టులో కలిసి, బార్ అసోసియేషన్ తరఫున ఆత్మీయ ఆహ్వానం పలికారు.27తేదీ శనివారం నాడు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో న్యాయవాదులతో ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావలసిందిగా , న్యాయమూర్తి ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆహ్వానం అందజేసిన వారిలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, న్యాయవాది కుమ్మరికుట్ల కుమార్ తదితరులు ఉన్నారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ పోటీలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



దసరా పండుగ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 29 30 తేదీలలో మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల బ్రోచర్ ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, అడావత్ అశోక్ నాయక్. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ 600 రూపాయలు చెల్లించాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ.25 వేలతో పాటు కప్, రెండో బహుమతి రూ. 20 వేలు కప్, మూడో బహుమతి రూ.15 వేలు కప్, నాలుగో బహుమతి రూ.12 వేలు, కప్ అందజేయనున్నట్లు తెలిపారు. ఏ మండలానికి సంబంధించిన క్రీడాకారుడు ఆ మండలానికి ప్రాతినిధ్యం వహించాలని, ఎంపైర్ల లదే తుది నిర్ణయం అన్నారు. రొటేషన్ పద్ధతిలో క్రీడలు నిర్వహించబడును. 9542265996, 6302692909, 9000222862 క్రీడాకారులుఫోన్ నెంబరకు సంప్రదించాలన్నారు.

## అన్నపూర్ణా దేవిగా కొలువైన దుర్గామాత

మాడుగిలపల్లి, సెప్టెంబర్ 24ప్రభాత వార్త



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,బుధవారం పాములపాడు గ్రామంలో విగ్రహదాత సబ్బు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత, అన్నపూర్ణా దేవిగాదర్శనమివ్వగా,పూజారి భరతయ్య భక్తులు చింత కాయల మహేష్, గణేష్, రాకేష్, సుధీర్ రెడ్డి, మనీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, అశోక్ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

వేములపల్లి ,సెప్టెంబర్ 24ప్రభాత వార్త



వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం మూడవరోజు అమ్మవారిని వేద పండితులు సూర్య కుమార్ శర్మ అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించారు ఈ సందర్భంగా మండపాల వద్దకు చేరుకున్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు

తిరుమలగిరి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

. దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవ రోజు బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భాస్కర్ చర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ దేవిగా అలంకరణ చేయించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.